

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 332 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 15-06-2025 | పేజీలు : 7


# అవినీతిని సహించేది లేదు... రుజువైతే చర్యలు తప్పవు

- ఆరోపణలు వస్తే తక్షణ విచారణ... 'జీరో కరప్షన్ ఏపీ' లక్ష్యం
- 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించండి
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని.. జీరో కరప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాల పై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ప్రజాభిప్రాయం ఇలా :**

**పింఛన్ల పింపిణీ :** అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

**అన్న క్యాంటీన్లు :** పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

**ఆస్పత్రి సేవలు :** క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**మున్సిపల్ సేవలు :** రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు.

**ఆలయాలు :** సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

**ఏపీఎస్ఆర్టీసీ :** శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

**దీపం-2 :** ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

**రేషన్ :** నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

**ఎరువులు :** లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు.

**విత్తనాలు :** సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు.

**గంజా, డ్రగ్స్ :** తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

**మహిళలపై హింస :** పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

**రిజిస్ట్రేషన్ సేవలు :** స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు.

**ఇసుక :** రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు.

**రెవెన్యూ సేవలు :** ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు.

**ఎలక్ట్రిసిటీ :** నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

**పంచాయతీ సేవలు :** ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ :** అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా... అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

## రేపటి వరకు జైల్లోనే కొమ్మినేని

### వరుస సెలవులతో బెయిల్ జాప్యం

**గుంటూరు, జూన్ 14 (జనస్వరం) :** రాజధాని ప్రాంత మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేసులో జైల్లో ఉన్న నిందితుడు(ఏ2), సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు బెయిల్‌పై బయటకు వచ్చేందుకు వరుస సెలవులు అడ్డంకిగా మారాయి. దీంతో సోమవారం వరకు ఆయన జైల్లోనే ఉండాల్సి ఉంటుందని ఆయన తరఫు న్యాయవాదులు తెలిపారు. ఈ నెల 6న సాక్షి చానల్ డిబేట్‌లో రాజధాని ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎనలిస్టు కృష్ణంరాజును ప్రధాన నిందితుడిగా, ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా ప్రోత్సహించినట్లుగా మాట్లాడిన కొమ్మినేనిని ఏ2గా, సాక్షి యాజమాన్యాన్ని ఏ3గా పేర్కొంటూ తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన కొమ్మినేనిని ఈ నెల 9న పోలీసులు అరెస్టు చేసి 10న మంగళగిరి కోర్టులో హాజరు పరచగా ఆయనకు మెజ్రిరేస్టట్ 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. అయితే, ఆయన దీనిపై హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా అది విచారణలో ఉన్న సమయంలోనే.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. ట్రయల్ కోర్టు విధించే షరతులకు లోబడి బెయిల్ ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. అయితే, సుప్రీంకోర్టు ఉత్తర్వులు శుక్రవారం సాయంత్రం వరకు రాకపోవడంతో కొమ్మినేని విడుదల జాప్యమైంది. మరుసటి రోజు రెండవ శనివారం సెలవు అయినప్పటికీ మెజ్రిరేస్టట్‌ను ఇంటి వద్ద కలసి బెయిల్ ఆదేశాలు తీసుకోవాలని ఆయన న్యాయవాదులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో సోమవారం న్యాయవాదులు ట్రయల్ కోర్టులో కొమ్మినేని బెయిల్ ఉత్తర్వులు పొందనున్నారు. దీంతో సోమవారం సాయంత్రానికి గాని కొమ్మినేని బయటకు వచ్చే అవకాశం ఉండదని న్యాయవాదులు తెలిపారు. ఇదిలావుంటే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన(ఏ1) కృష్ణంరాజు ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కొమ్మినేనికి వైసీపీకి చెందిన లీగల్ సెల్ న్యాయవాదులు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే, కృష్ణంరాజు మాత్రం సొంతంగా న్యాయవాదిని పెట్టుకున్నట్లు తెలిసింది.

## ఆ ఫీజులు ఎవరి ఖాతాల్లోకి

- 2023-24 ఉన్నత విద్య ఫీజుల జమపై సందిగ్ధత
- వైసీపీ హయాంలో మూడు క్వార్టర్లు బకాయి
- దీంతో విద్యార్థుల నుంచే కట్టించుకున్న కాలేజీలు
- కొన్ని కాలేజీలకు మాత్రం వసూలు కాని వైనం
- ఆ ఫీజులు ఇప్పుడు ఎవరి ఖాతాల్లో వేయాలి?
- చెల్లింపుల వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వం



**అమరావతి, జూన్ 14 (జనస్వరం) :** ఉన్నత విద్య ఫీజుల విడుదల విషయంలో కొత్త సమస్య ఉత్పన్నమైంది. కాలేజీలకు బదులుగా తల్లిదండ్రులకు ఫీజులు జమచేసే విధానాన్ని గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టడం దీనికి కారణం. 2023-24 విద్యా సంవత్సరంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం 3 క్వార్టర్ల ఫీజులు రూ.1800 కోట్లు మేర బకాయి పెట్టింది. దీంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపేశాయి. చాలా కాలేజీలు మీరే ఫీజులు కట్టాలని డిమాండ్ చేశాయి. దీంతో చాలా వరకు విద్యార్థులు సొంతంగా ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకున్న పరిస్థితి. అయితే కాలేజీలకే ఫీజులు చెల్లిస్తామని, సర్టిఫికెట్ల విషయం లో విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దని కూటమి ప్రభు త్వం కాలేజీలకు హామీ ఇచ్చింది. అప్పటికే ఎక్కువ కాలేజీలు ఫీజులను వసూలు చేసుకున్నాయి. దీంతో ఇప్పుడు ఫీజులను కాలేజీల ఖాతాల్లో వేయాలా? విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో వేయాలా? అనేది ప్రభుత్వానికి అంతుపట్టడం లేదు. కాగా, ఇంకా విద్యార్థులు కట్టాల్సి ఉందని, అందు వల్ల తమకే ఫీజులు చెల్లించాలని కాలేజీలు కోరుతున్నాయి. అయితే మొత్తం కాలేజీల ఖాతాల్లో వేస్తే.. ఇప్పటికే ఫీజులు చెల్లించిన వారి పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తింది. ఈ క్రమంలో అసలు ఎంత మంది విద్యార్థులు ఫీజులు కట్టారనే వివరాలను ప్రభుత్వం విద్యార్థుల నుంచే సేకరిస్తోంది. సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ ప్రారంభించింది. సచివాలయాల వారీగా 2023-24లో ఉన్నత విద్య చదివిన విద్యార్థుల వివరాలను పంపింది.

సచివాలయాల ఉద్యోగులు విద్యార్థులను సంప్రదించి ఫీజులు చెల్లించారా? చెల్లిస్తే ఎంత మేర కట్టారు? అనే వివరాలు సేకరిస్తున్నారు. ఫీజులు చెల్లించినప్పుడు కాలేజీలు ఇచ్చిన రశీదులను అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం కాలేజీల నుంచి కూడా వివరాలు తీసుకోవాలని భావిస్తోంది. ఒక్కో కాలేజీకి ఎంత ఫీజు కట్టాలి? అందు లో విద్యార్థులు ఎంత చెల్లించారు? అనేది ధ్రువీకరణ చేసుకోనుంది. ఒక వేళ విద్యార్థులు, కాలేజీల వివరాల మధ్య వ్యత్యాసం కనిపిస్తే ఏం చేయాలనేది ప్రభుత్వం నిర్ణయించాలి. అలాగే కొంత ఫీజు కట్టి, కొంత పెండింగ్‌లో పెడితే ఏం చేయాలనేది కూడా ప్రభుత్వానికి అంతు పట్టడం లేదు.


**విధానం మార్చడంతోనే చిక్కులు :**

వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నగదు జమ విధానం మార్చ డమే విద్యార్థులు, తల్లిదండ్రులకు శాపంగా మారింది. ఈ పథకంలో మొదటి నుంచీ ప్రభుత్వం ఫీజులను నేరుగా కాలేజీల ఖాతాలకే వేసేది. మిగిలిన ఫీజును విద్యార్థులు కట్టుకునేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక.. మొత్తం ఫీజును రీయింబర్స్ చేస్తామని చెప్పినా, దాన్ని కాలే జీలకు జమ చేయకుండా తల్లిదండ్రుల ఖాతాల్లో వేసే లా మార్చారు. కానీ వైసీపీ హయాంలో ఒక్కసారి కూడా ఫీజులను సకాలంలో విడు దల చేయలేదు. దీంతో క్వార్టర్ ముగిసిన వెంటనే కాలేజీలు విద్యా ర్థులపై ఒత్తిడి చేసి ఫీజులు కట్టించుకున్నాయి.

**మేం ఏం చేయాలి? :**

ప్రభుత్వం ఫీజులు విడుదల చేసినప్పుడు తీసుకుందామని వేచిచూసిన అతి కొద్ది కాలేజీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 2023-24 విద్యార్థులు ఇప్పటికే బయటకు వెళ్లిపోయారు. ఇప్పుడు ప్రభుత్వం ఫీజులను తల్లిదండ్రులకు వేస్తే.. అవి వసూలు చేసుకోవడం తమవల్ల కాదని ఆ యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. విద్యార్థులపై ఒత్తిడి చేయని తమకు న్యాయం చేయాలని కోరుతున్నాయి.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 15 జూన్ 2025,
తిథి : బహుళ చవితి (మ.03:55 వ.కు),
నక్షత్రం : శ్రావణం (16తా తె.01:01వ.కు),
బ్రహ్మ ముహూర్తం : తె.04:02ల తె.04:50,
రాహుకాలం : సా.05:00ల సా.06:37,
యమగండం : మ.12:08ల మ.01:45,
వర్జ్యకాలం : తె.04:31తె.06:22, 16తా తె.05:04, తె.06:55

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 15 జూన్ 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:31
సూర్యోదయం : ఉదయం గం. 05:50
జొహర్ : మధ్యాహ్నం గం. 12:21
అసర్ : సాయంత్రం గం. 03:46
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:50
ఇష : రాత్రి గం. 08:10





జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# పాలన అంటే బటన్ కాదు... భవిష్యత్తు నిర్మాణం!

### ఓ నాన్నా... నీ మనసే వెన్న...

పిల్లలకు కనపడే ప్రేమ అమ్మదైతే, కనపడనివ్వని శ్రమ నాన్నది. చూపులకు చిక్కే మమకారం అమ్మదైతే, గుండెల్లో దాగి ఉండే ఆత్మీయత నాన్నది. కుటుంబానికి మూలస్థంభంలా నిలిచే ఆత్మార్పణం నాన్నదే. తలపై వడగండ్ల వర్షం పడుతున్నా... తన శరీరాన్ని ఉక్కు ఛత్రంలా మార్చి కొడుకును కాపాడిన తండ్రి. వానల్లో బురదలోనూ నడిచి పొలానికి వెళ్లి, కూలి చేసి పిల్లల భవిష్యత్తుకు బదులిచ్చిన తండ్రి. తిండి లేకపోయినా చదువు ఉండాలని కలలు కనిన తండ్రి. ఇవన్నీ కథలు కావు. నిజ జీవిత విశేషాలు. ఓ తండ్రి తన కుటుంబానికి చేసే త్యాగాల వీరగాథలు.

అమితాబ్ బచ్చన్ ముత్తాతగారి కథే తీసుకుందాం. వడగండ్ల వానలో తన శరీరం తాకిడికి తాళలేక పోతున్నా, తన కొడుకును కాపాడటానికి భూమిపై పడుకున్న ఆ తండ్రి కథను, హరివంశ్‌రాయ్ బచ్చన్ గారు తన ఆత్మకథలో రాశారు. అదే తండ్రిత్వం గౌరవానికి నిలిచే జీవ చరిత్ర.

సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి తండ్రి మరో ఉదాహరణ. ఉద్యోగం లేదు. హోదా లేదు. కానీ ఇంటిని నెట్టుకొట్టేందుకు ట్యూషన్లు చేపట్టి, తెల్లవారు జామున నుండి అర్ధరాత్రి వరకు శ్రమించి, తన ఆరోగ్యాన్ని త్యాగం చేసిన తండ్రి. చదువు చెప్పి, తనపైన ఆధారపడ్డవారిని పోషించి, చివరికి మధ్య వయసులోనే శరీరం తోడిచెప్పిన తండ్రి.

ఇలాంటివి ఎన్నెన్నో ఉదంతాలు మనకెరుగని పాఠాలుగా ఉన్నాయి. తండ్రి బాధ్యత ఒత్తిడిగా కాదు, నిబద్ధతగా భరిస్తాడు. తానేమీ అడగడు. తన అవసరాలన్నీ మౌనంగా వెనక్కి నెట్టేస్తాడు. రూపాయి రాక



పోకలో అద్భుతంగా ఆ కుటుంబాన్ని నడిపించే మేధావి తండ్రే. నేటి తం ద్రులు మరింత శ్రద్ధతో, మానవీయతతో కుటుంబాన్ని చాటుబడిన ప్రేమ

## ఎడిటోరియల్

తో సంరక్షిస్తున్నారు. అమ్మను గౌరవిస్తారు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. కథలు చెబుతారు. ఆటలాడుతారు. ఈ మారుతున్న తల్లిదండ్రుల బంధాన్ని మనం గౌరవించాలి, భావించాలి. ఫాదర్స్ డే నేడు ఒక జ్ఞాపకదినం మాత్రమే కాదు... కృతజ్ఞతల రోజు కావాలి. "నాన్న నీ కోసం ఏమి చేశావో మాకు తెలుసు" అని ఒక్కసారి చెప్పడమే అతనికి జీవితాంతం మధుర జ్ఞాపకం అవుతుంది. నాన్న అంటే ఇంట్లో రాజు కాదు... రాజ్యాన్ని నడిపించే బాధ్యత గల సేవకుడు. తన అవసరాలకు కాదు... పిల్లల కలలకు జీవితం అంకితం చేసిన యోధుడు. పులిలా పోరాడే రక్షకుడు. కన్నీటి గుండా పిల్లల నవ్వు కోసం తపించే సత్పురుషుడు.

**ఈ రోజు... అతనికి మానసికంగా చెబుదాం...**
**ఓ నాన్నా... నీ మనసే వెన్న. నీ ప్రేమకు మాకెప్పటికీ ఋణమే.**



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

# నాన్నే నా జీవితంలో... మొదటి నాయకుడు



నాన్నంటే ఓ మౌన కథ,
నిశ్శబ్దంలో బిగువైన వేదన.
నవ్వుతున్న వెనక తడిచిన కళ్లే,
మన భవిష్యత్తు కోసం చూసిన కలలే.
పాదరసమై పాదాల కింద,
బాల్యాన్ని మోసిన భుజాలు నాన్న.
ఆసలేని ఆశలకూ అడ్డగా నిలిచి,
తన కలల్ని పిల్లల కోసం త్యాగం చేసిన మనిషి నాన్న.
తన చిరునవ్వులో తియ్యటి పాఠం,
తన కడుపులో త్రిగుణాల తత్వం.
తలపుల వెంట రాత మారినా,
నాన్న మాటలే నిలిచే జీవన గీతం.
ఒక మెట్టు మెట్టుగా పయనించే జీవితం,
నాన్న అండ వల్లే ఆ నడకలో ధైర్యం.
ఒక చూపుతో అర్థం అయ్యే అభిమానం,
అది నాన్న ప్రేమకు మాత్రమే సాధ్యం.
ఫాదర్స్ డే సందర్భంగా...
ఓ తండ్రిగా నీవు వేసిన అడుగులు,
నా జీవితం అంతటినీ బలంగా నిలిపాయి.
నిన్ను "నాన్న" అనడమే...
జీవితంలో నాకు లభించిన అతి పెద్ద గౌరవం!



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

# ప్రతి బిడ్డకు రక్షణ కవచమే.. నాన్న

జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా
ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమై
నిలిచి ప్రేమను పంచుతు...
బత్రుకర్థం చెప్పిన భగవంతుడు నాన్న ..!
గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా
చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై
తట్టి గెలుస్తావులే అని దగ్గరకి
తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..!
ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం నాన్న..!
తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..!
తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..!
సరైన మార్గంలో పయనింప చేస్తూ
గమ్యా న్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..!
నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను మధురమైన స్మృతులుగా మలచుకున్న....
మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది
నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని.
అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలతో..



**రచయిత :**
**మంజుల పత్తిపాటి,**
**మాజీ డైరెక్టర్,**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .**
**యాదాద్రి భువనగిరి జిల్లా,**
**తెలంగాణ.**

# వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తా

- **వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోంది**
- **తల్లికి వందనం పథకంలో ఒక్క పైసా దుర్వినియోగం జరగలేదు**
- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

**మంగళగిరి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** "వైసీపీ ఆరోపిస్తున్నట్లు తల్లికి వందనం పథకం నిధులు నారా లోకేష్ జేబులోకి వెళ్లినట్టు నిరూపించగలిగితే తాను ఎమ్మెల్యే పదవికైనా, మంత్రి పదవికైనా రాజీనామా చేసేందుకు సిద్ధం. కానీ వైసీపీ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే జగన్ తన పదవికి రాజీనామా చేయగలరా?" అంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయమైన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. "తల్లికి వందనం" పథకాన్ని విద్యారంగానికి ప్రాణంగా భావించి చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో ప్రారంభించామని, దీని ద్వారా 67,27,164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని వివరించారు.

**పూర్వ ప్రభుత్వం మోసం.. కూటమి నిబద్ధత :**
"గతంలో జగన్ ప్రభుత్వం 'ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మఒడి ఇస్తా' అని చెప్పి అధికారంలోకి వచ్చి, ఒకరికే పరిమితి విధించారు. కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఆ పరిమితులను తొలగించి ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందిస్తోంది," అని మంత్రి అన్నారు. తల్లులకు డైరెక్టుగా ఖాతాల్లో రూ.13,000,



పాఠశాల అభివృద్ధికి 2,000 రూపాయలు కలిపి రూ.15,000 అందించామని తెలిపారు.

**పథకంపై ప్రజల నుంచి స్పందన :**
ఒక కుటుంబానికి ఐదుగురు పిల్లలకు రూ.65,000 అందిందని, వారు స్వయంగా చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారని పేర్కొన్నారు. "పథకానికి లక్ష్యం – విద్యార్థుల భవిష్యత్తు మెరుగుదల. మేము మాట ఇచ్చామంటే నిలబెట్టుకుంటాం. ఇది మా ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం," అని చెప్పారు.

**వైసీపీపై గట్టి విమర్శలు :**
జగన్ రెడ్డిని "శవాలవద్ద కూడా నవ్వే శాడిస్టు"గా అభివర్ణించిన మంత్రి సవిత, "తల్లి, చెల్లిని రోడ్డు పాలు చేశారు, మహిళలను అవమానించడం జగన్ పేటెంట్" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. "జగన్ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తొలగించి, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను కట్టడి చేసింది. ఇప్పుడేమో మాపై నిరాధార ఆరోపణలు చేస్తోంది," అని విమర్శించారు.


**మెగా డీఎస్సీ.. కోర్టుల్లో వైసీపీ ఆటలు :**
మెగా డీఎస్సీపై తొలిసంతకం చేసింది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని, 16,347 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. వైసీపీ నాయకులు నోటిఫికేషన్ పై 24 కేసులు వేయడంతో కోర్టులు కూడా వారికి మొట్టికాయలు వేసిన సంగతి గుర్తు చేశారు.

**"తల్లికి వందనం.. భావితరాల విద్యకు బలమైన మద్దతు" :**
"తల్లికి వందనం కింద అందిస్తున్న నిధులు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, డిక్షనరీలు వంటి అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయి. ఇది పిల్లల భవిష్యత్తుకే పెట్టుబడి," అని మంత్రి సవిత పేర్కొన్నారు. "జగన్ విమర్శలు ప్రజలను డైవర్ట్ చేయడానికే. కానీ ప్రజలే జగన్ ను డైవర్ట్ చేశారు. ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. ఇది ప్రజల వ్యతిరేకతకు అద్దం పడుతోంది," అన్నారు.

**చివరిగా.. ప్రజల తీర్పు స్పష్టం :**
"ప్రజలు మాకు మెజార్టీ ఇచ్చారు. మేము ప్రజా సంక్షేమం కోసం కష్టపడతాం. విద్యా రంగం అభివృద్ధికి 'తల్లికి వందనం' వంటి పథకాలు అంకితభావంతో అమలు చేస్తాం. వైసీపీ ఆరోపణలు తప్పుడు అయితే, జగన్ స్వయంగా రాజీనామా చేయాలి," అంటూ మంత్రి ఎస్.సవిత పునరుద్ఘాటించారు.

# బుచ్చిరెడ్డి పాళెం సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి

- **ఇస్కపాళెం తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం**
- **మరో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలాన్వేషణ**
- **ప్రజలు సంతోషంగా ఉన్నారు**
- **ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**కోవూరు, జూన్ 14 (జనస్వరం) :** బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన ప్రజావినతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఇస్కపాళెం, అరుంధతివాడ, దుర్గా నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అహమ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతులైన వారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రెండు నిమిషాల మౌనంగా నివాళులర్పించి ప్రసంగం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా 286 ఇళ్లెరుగని నిరుపేదలకు గృహాల మంజూరు జరిగిందని, ఒక్కొక్కరికి రూ.2.5 లక్షల వ్యయంతో ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇస్కపాళెం, అరుంధతివాడలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించి, కృష్ణా థియేటర్, దుర్గా నగర్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు నిర్మించనున్నట్టు తెలిపారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇప్పటికే జనరల్ ఫండ్స్, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధుల ద్వారా పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, తేజా డెవలపర్స్ సహకారంతో నిర్మిస్తున్న మార్కెట్ త్వరలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. పట్టణ విద్యుత్ అవసరాల కోసం పంచేడు వద్ద 33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణంలో ఉండగా, మరో సబ్‌స్టేషన్ కోసం స్థల అన్వేషణ జరుపుతున్నామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ సద్దుమణికేందుకు నాగమాంబపురం వద్ద ఆటోనగర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని తెలిపారు. ఈ నెల 20న అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సుప్రయాణ పథకాలను అమలు చేయనున్నట్టు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ మాయమయ్యాయని, మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారని, ప్రతి తరగతికి ఒక టీచర్ విధానం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగవుతున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, స్థానిక కౌన్సిలర్ అందె ప్రత్యూష, వైస్ చైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్ట లక్ష్మికాంతమ్మ, శ్రేదేవి, టీడీపీ పట్టణ, గ్రామశాఖాధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, టంగుటూరి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు హరికృష్ణ, ఎం.వి. శేషయ్య, రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అదిరిందయ్యా చంద్రం

- **తల్లికి వందనం పథకం**
- **జగన్ సొంత జిల్లాలో అద్భుతం**
- **ఒకే కుటుంబంలో రూ. 65వేలు జమ**
- **మాట నిలుపుకున్న చంద్రబాబు**



**వేంపల్లి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది లోపే తల్లికి వందనం పథకం అమలు చేసింది. ఈ పథకం వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లాలోనే అద్భుతం సృష్టించింది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం బక్కన్న గారి పల్లె గ్రామంలో లావాడే శారద తల్లి ఖాతాలో రూ.65వేలు జమ అయ్యాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భార్య వైఎస్ భారతీ రెడ్డి పదేపదే పర్యటించే పులివెందుల నియోజకవర్గంలోని బక్కన్నగారి పల్లి గ్రామానికి చెందిన జమ కావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆమెకు ఐదు గురు పిల్లలు ఉన్నారు. టీడీపీ సారథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని హామీ మేరకు పూర్తి స్థాయిలో అమలు చేస్తూ – ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున నిధులు మంజూరు చేస్తోంది. శారద తన పిల్లలైన మనీషా, అవంతిక, అనుష్క, అఖిల్, దినేశ్వరి కోసం ఈ పథకం ద్వారా మొత్తం రూ.65,000 అందుకుంది. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో వేలాది తల్లులకు లబ్ధి చేకూర్చిన ఉదాహరణల్లో ఒకటి.

**వైఎస్సార్ కుటుంబంపై ప్రజల్లో ఆవేదన :**
2014లో పులివెందులలో వైఎస్ భారతీ రెడ్డి స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, "మీ పిల్లల్ని బడికి పంపితే మా ఆయన ఒక్కో విద్యార్థికి పదిహేను వేలు ఇస్తాడు" అంటూ ప్రజలకు హామీ ఇచ్చిన మాటలు నేటి ఈ దృశ్యాల్లో గుర్తుకు తెస్తున్నాయి. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని పరిమితుల పేరుతో తారుమారు చేయడంతో తల్లులు తీవ్రంగా నిరాశ చెందారు. ఒక్కరికి మాత్రమే ఇచ్చే నియమంతో వేలాది కుటుంబాలు నష్టపోయాయి.

**వైసీపీ విమర్శలకు ప్రజల కౌంటర్ :**
తాజాగా, ఈ పథకంపై మాజీ సీఎం జగన్ వ్యతిరేకంగా, నారా లోకేష్ మీద రెండు వేలు మళ్ళించారని వైసీపీ నేతలు చేసిన ఆరోపణలు తీవ్ర విమర్శలకు లోనవుతున్నాయి. ప్రజలు "ఇంత పారదర్శకంగా డబ్బులు నేరుగా తల్లుల ఖాతాల్లోకి వస్తుండగా – ఈ ఆరోపణలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనం"గా చెబుతున్నారు. "మీ ఇంట్లో పిల్లలు విదేశాల్లో చదువుకుంటారు... మా పిల్ల లకు ఇక్కడ చదువు చెప్పే అవకాశం కూడా లేకపోతే న్యాయమా?" అని పలువురు తల్లులు ప్రశ్నించారు.

**పులివెందులలో టీడీపీ పుంజుకుంటోంది :**
పులివెందులలో 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్ మెజారిటీ గణనీయంగా తగ్గడం, కడపలో టీడీపీ మహానాడు నిర్వహించడం, ఇప్పటికే పునరుజ్జీవన బాటలో పార్టీ పయనించడం టీడీపీ బలాన్ని తెలియజేస్తోందని స్థానిక నేతలు విశ్లేషిస్తున్నారు. 2029లో వైఎస్ జగన్ బయట ఉంటే – ఆయన బరిలో ఉండేందుకు నైతిక సమర్థత తప్పనిసరి అని వ్యాఖ్యానిస్తున్నారు.

**ప్రజల భావాలు మార్చిన 'తల్లికి వందనం' :**
ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మందికి పథకం అమలవుతున్నది. గత వైసీపీ హయాంలో కేవలం 42 లక్షల మందికే పరిమితమైన ఈ పథకం – ఇప్పుడు పిల్లల సంఖ్యను బట్టి అందరికి లబ్ధి చేకూరుస్తోంది. ఇదే తేడా తల్లుల హృదయాలను కూటమి ప్రభుత్వం వైపు తిప్పింది.

# ప్రతి ఒక్కరికీ ఆరోగ్య ప్రదాయిని యోగా

- ఇష్టంతో అలవాటు చేసుకుంటే ఒత్తిడులు అధిగమించవచ్చు.
- ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపు
- పలు యోగాసనాలతో అబ్బురపరిచిన జిల్లా కలెక్టర్
- 18న గుంటుపల్లి బౌద్ధరామంలో యోగాంధ్ర





**ఏలూరు, జూన్ 14 (జనస్వరం) :** ఆమె ఒక జిల్లా కలెక్టర్. నిత్యం పరిపాలనలో బిజీ. కానీ ఒక సామాన్యురాలు మాదిరిగా అందరిలో కలిసిపోతారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లోనే కాదు.. స్వయంగా కూడా ఆమెకు ప్రతి రోజూ యోగా చేయడం అలవాటు. "యోగా.. ఏదో మొక్కుబడిగా చేయకండి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఇష్టంతో చేయండి. నిత్యం ఎన్నో ఒత్తిడుల మధ్య జీవిస్తుంటాం. వాటిని అధిగమించాలంటే యోగా తప్పని సరి" అంటూ ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. పిలుపునివ్వడమే కాదు.. స్వయంగా ఆమె యోగా చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గా విధుల్లో ఎంత బిజీగా వున్న.. మరెన్నో పనులు.. కానీ యోగా చేయడం మాత్రం మానరు. ఆమె చేస్తూ ఇతరులు కూడా యోగా చేసేలా మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. కలెక్టర్ ఒక యోగా గురువు మాదిరిగా వేస్తున్న ఆసనాలు చూస్తే ఆశ్చర్య పోవాల్సిందే. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా శని వారం ఉదయం ఏలూరు, వట్లూరులోని టీటీడీసీలో సన్నద్ధక సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వితో పాటు పలువురు జిల్లా అధికా రులు, ఉద్యోగులు యోగాసనాలు వేశారు. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగా శిక్షకులు యోగాసనాలు వేయించారు. ఈ సంద ర్భంగా పలు యోగాసనాలు వేసి అందరిని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొ న్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగా ను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభు త్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోం దన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా శనివారం అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సన్నద్ధక సామూహిక యోగా కార్యక్రమం (యోగ డెమో) నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోంద న్నారు. యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని యోగ సాధన చేయ టం ప్రారంభించానని, దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శరీరంలో ఎన్నో మార్పులు రావ డం గమనించి వచ్చాని, శరీర బరువు అదుపులో ఉంటాయ న్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యే ందుకు ఇంతవరకు 8,50,189 మంది పౌరులు యోగాంధ్ర యాప్‌లో నమోదయ్యారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం కింద పర్యాటక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగ అభ్యసన కార్యక్రమాల్లో భాగంగా జూన్ 18న కామవరపు కోట మండలం, గుంటుపల్లి బౌద్ధారామంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, డీఆర్డీఏ పీడీ డా.ఆర్.విజయరాజు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీ సుభద్ర, డీఎల్డిఓ లక్ష్మీ,తాహసిల్దార్ జి.వి.శేషగిరి, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ డి. మేరీ ఝాన్సీరాణి, సెర్ప్ కింద ఉపాధి శిక్షణ పొందుతున్న యువతలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో రక్తం ఇచ్చిన విద్యార్థులు



**నంద్యాల, జూన్ 14 (జనస్వరం) :** ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు, విజయ బ్లడ్ బ్యాంక్, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ప్రారంభించారు. 50 మంది గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌలాలి రెడ్డి మాట్లా డుతూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుందన్నారు. యువత రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి సిరిగిరి రమేష్, విజయ బ్లడ్ బ్యాంక్ క్యాంప్ కోఆర్డినేటర్ సద్దాం, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు వైసీపీ నూతన అధ్యక్షులుగా బొబ్బల శ్రీనివాసులు యాదవ్



**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** నగర వైసీపీ నూతన అధ్యక్షులుగా బొబ్బల శ్రీనివాసులు యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రాంజీ నగర్ సిటీ కార్యాలయంలో వైసీపీ నగర నియో జకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైసీపీ నూతన నగర అధ్యక్షులుగా నియమి తులైన.. బొబ్బల శ్రీనివాసులు యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బొబ్బల శ్రీనివాసులు యాదవ్‌కి అభినందనలు తెలియజేశారు. బొబ్బల శ్రీనివాసులు యాదవ్ నేతృత్వంలో నగరంలో వైసీపీ మరింత బలోపేతం కావాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బొబ్బల శ్రీనివాసులు యాదవ్ మాట్లా డుతూ నగర అధ్యక్షులుగా నియామకం అవటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలి యజేశారు. నగర అధ్యక్షుడి పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా తీసుకొని అహర్నిశలు వైసీపీ కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస రావు (ఆర్‌సీఆర్), వైసీపీ మహిళా విభా గం జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11, 52వ డివిజన్ ఇన్ చార్జ్ మహేష్ యాదవ్, మహబూబ్ బాషా, వైసీపీ నాయకులు, సింగంశెట్టి అశోక్, పెంచలయ్య, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతి వేడుకలు



**యలమంచిలి, జూన్ 14 (జనస్వరం) :** రాంబిల్లి మండలం గజ రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం డివైఎఫ్ఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రపంచ విప్లవాత్మక నాయకుడు చేగువేరా జయంతి కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూల మాలలు వేసి నాయ కులు, కార్యకర్తలు, గ్రామస్థులు స్మరణాంజలి అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవుడు నాయుడు మాట్లాడుతూ, "చేగువేరా పోరాట జీవితం నుండి ప్రతి యువకుడు ప్రేరణ పొందాలి. ఆయన లాంటి నాయకులు అన్యాయాన్ని తట్టుకోలేకే ప్రపంచాన్ని చుట్టి విప్లవానికి దీపస్తంభంలా నిలిచారు. సామ్రాజ్యవాదం నశించి, శ్రమజీవులదే ప్రపంచం కావాలి," అని అన్నారు. దోపిడీ లేని సమాజం కోసం, బానిసత్వాన్ని తుడిచేసేందుకు చేగు వేరా చేపట్టిన పోరాటం, నేటి పరిస్థితుల్లో మరింత ప్రాధాన్యత కలిగి ఉందని గుర్తుచేశారు. "కార్మిక-కర్షక మైత్రి ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యం. కష్టజీవుల శ్రమతో సమాజం నడుస్తోంది. వారి హక్కులు, గౌరవాన్ని నిలబెట్టే పోరాటాలు అవసరమై ఉన్నాయి. చేగువేరా చూపిన మార్గం అదే," అని జి.దేవుడు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వై. రాము, సీఐటీయూ మండల కన్వీనర్ చందక రామకృష్ణ, స్థానిక మహిళలు, పెద్దలు, యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం నినాదాలతో ఉత్సాహంగా సాగింది.

## తల్లికి వందనం పథకానికి మద్దతుగా పాలాభిషేకం



**చిలకలూరిపేట, జూన్ 14 (జనస్వరం) :** తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా చిలకలూరిపేట 9వ వార్డు పరిధిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నేతలు శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ముం దుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, ఇటీవల తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి నిరు పేద కుటుంబాల్లో వెలుగు నింపిందని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమ ంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్య క్షులు పఠాన్ సమద్ ఖాన్, అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు స్పందిస్తూ "గత ప్రభుత్వంలో ఒక్క విద్యార్థికే అమ్మఒడి అమ లు చేశారు. కానీ ఇప్పుడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అమ లవుతోంది. నిన్న మా ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు సంతోషంగా చూశాం," అని తెలిపారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రాష్ట్ర స్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో ఆనందం వెల్లివి రుస్తోందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షులు గోపిదేశి వెంకట్, కార్యదర్శి మామిళ్ల దాసు, సీనియర్ నేతలు జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, బడేమియా, శిఖా నాగరాజు, హనీఫా, ఒంటిపులి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు ప్రారంభం

### అంధులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



**నంద్యాల, జూన్ 14 (జనస్వరం) :** లూయీ బ్రెయిలీ అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవన జ్యోతి అంధుల వసతి గృహం ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి అంధుల చెస్ పో టీలు శనివారం పోలూరు రోడ్డులో ఉన్న జీవనజ్యోతి అంధుల సంక్షేమ వసతి గృహంలో ప్రారంభించారు. ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్ అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రెండవ రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు శని ఆదివారాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంధులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, క్రీడలలో కూడా రానించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 3వేల రూపాయలు నుండి 6వేల రూపాయల వరకు చేసిందని గుర్తు చేశారు. క్రీడల్లో కూడా దివ్యాంగులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన క్రీడా పాలసీలో దివ్యాంగ క్రీడలకు ప్రత్యేక ప్రణాళిక ప్రకటించారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ క్రీడాకోటాలో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పిస్తూ కొత్తగా ఉత్తర్వులు జారీ చేశారని, దివ్యాంగుల క్రీడాకారులకు ప్రోత్సాహమిస్తూ నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అంధుల రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారని, పదిమంది అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న వారు కూడా ఉన్నారన్నారు. పోటీలలో విద్యార్థులకు షీల్డు నగదు బహుమతులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, భోజన వసతి క్రీడా దుస్తులు భవనాసి జ్యువెలర్స్ తరఫున భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో అందించరు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కల్నల్ ఫిలిప్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, జీవనజ్యోతి పాఠశాల నిర్వాహకుడు వలి భాష, భవనాసి నాగ మహేష్, యాతం చంద్రమౌళీశ్వర రెడ్డి, జోజి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారుడికి శాప్ చైర్మన్ అభినందన



**తిరుపతి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** తిరుపతికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.ముఖేష్ సాయి శాప్ చైర్మన్ రవి నాయుడుని శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖేష్ సాయి మాట్లాడుతూ ఇటీవల జరిగిన 7వ యూత్ మెన్ అండ్ ఉమెన్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్, రికార్డ్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ప్రోగ్రామ్ జూనియర్స్ విభాగంలో ఏపీ తరుపున తలపడి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడాకారుడని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

## స్వర్గీయ మాగంటి గోపినాథ్‌కు నివాళి

### చిత్రపటానికి పూలమాలవేసిన రాజ్ కుమార్ పటేల్



**హైదరాబాద్, జూన్ 15 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా మాజీ టీఆర్ఎస్ అధ్యక్షుడు స్వర్గీయ మాగంటి గోపినాథ్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులర్పించారు. యూసఫ్ గూడ డివిజన్‌లోని లక్ష్మీ నరసింహ నగర్‌లో శనివారం నిర్వహిం చిన కార్యక్రమంలో మాగంటి గోపినాథ్ చిత్రపటానికి పూలమాల వేసి, నిమిషం మౌనం పాటించి కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నేత నర్సింగ్ యాదవ్ సహా పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మాగంటి గోపినాథ్ సేవలను స్మరించుకుంటూ నాయకులు ఆయన ప్రజానురక్తి, సేవా దృక్పథాన్ని ప్రశం సించారు. కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, "మాగంటి గోపినాథ్ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన అసామాన్య నాయకుడు. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిదీ" అన్నారు.

## బల్కంపేట్ ఎల్లమ్మ దేవస్థానానికి నూతన ఈవో మహేందర్ గౌడ్ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, జూన్ 15 (జనస్వరం) :** బల్కంపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నూతన ఈఓగా మహేందర్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమీర్‌పేట్ డివి జన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు ఎం.హనుమంతరావు ఆయ నను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం శ్రీనివాస్, పోతరాజు కుమార్, రణధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నూతన ఈఓగా బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తమయ్యింది. ఆలయ వ్యవ స్థలో పారదర్శకత, భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు.

## బీఆర్ఎస్ నేత సర్దార్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం

### జూబ్లీహిల్స్ నేత వి.నవీన్ యాదవ్ పరామర్శ



**హైదరాబాద్, జూన్ 15 (జనస్వరం) :** బోరబండ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మహ్మద్ సర్దార్ అసమయిక మరణం తో తీవ్ర విషాదంలో మునిగిన ఆయన కుటుంబాన్ని జూబ్లీ హిల్స్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ శనివారం పరామర్శించారు. సర్దార్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలిసి ఓదార్చిన నవీన్ యాదవ్, తనవంతు సహాయంగా రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ కుటుం బానికి అన్ని విధాలా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేకం గా ఆయన పిల్లల విద్యాభ్యాసానికి అవసర మైన మద్దతును అందిస్తా నని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్య తగా భావిస్తున్నానని, ఎలాంటి అవసరమైనా వెంటనే స్పందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వి. నవీన్ యాదవ్ ఉదారతను స్థానికులు ప్రశంసించారు.

## ఘనంగా దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, జూన్ 14 (జనస్వరం) :** మియాపూర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోనీ మక్తలోని గుండె గణేష్ ముదిరాజ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల లక్ష్మణ్ ముధిరాజ్, జాజేరావ్ శ్రీను, రాము, శేఖర్, శివ, నరేష్, పాపయ్య ముధిరాజ్, నర్సింగ్ లు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వడ్రాణం హరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వేమూరు నాయకులు

### జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ హరి బాబుకు శుభాకాంక్షలు



**వేమూరు, జూన్ 15 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** గుంటూరు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వడ్రానం హరి బాబు నాయుడును శనివారం వేమూరు నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు కలిసి శుభాకా ంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో కోపరేటివ్ సొసైటీలు బలోపేతమై రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంలో తోడ్పాటు అంది స్తాయని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ, సోమరౌతు బ్రహ్మం అన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆయ సొసైటీలకు కూడా కమిటీలను నియమించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మదులు, రుణాలు వంటి సౌకర్యాలు కల్పించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ నాయకులు పాలపాటి రాకేష్, తాడికొండ కోటేశ్వరరావు, తాడికొండ మురళి, అమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి, పాలకొండ జనసేన ఎమ్మెల్యేలకు పుట్టపర్తిలో ఘన స్వాగతం

**డిప్యూటీ సీఎం హామీ మేరకు మురళీనాయక్ కుటుంబానికి రూ.25 లక్షలు సాయం**



**పుట్టపర్తి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు, శనివారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని తిరుపతి ఎమ్మెల్యే కోనపల్లి వరప్రసాద్, పాలకొండ ఎమ్మెల్యే అల్లూరి నాగేశ్వరరావులు సందర్శించారు. వీరి ఆగమనాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారికి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి సత్కరించి, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని బహూకరించి గౌరవం కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పుట్టపర్తి నియోజకవర్గ నేతలు పత్తి చంద్రశేఖర్, అబ్దుల్, టీడీపీ నాయకులు రామాంజనేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. జనసేన – టీడీపీ కూటమి నాయకులు రాష్ట్రవ్యాప్తంగా సామాజిక బాధ్యతలపై నిబద్ధత చూపుతున్న తీరు ప్రజల మనసు దోచుకుంటోంది. మురళీనాయక్ కుటుంబానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, విపక్షాల్లో ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న జనసేన పార్టీ ప్రస్థానం ప్రశంసనీయం.


## మురళీ నాయక్ కుటుంబానికి జనసేన పార్టీ రూ.25 లక్షల చెక్కు అందజేత

**డిప్యూటీ సీఎం పవన్ హామీ నిలబెట్టిన తిరుపతి, పాలకొండ ఎమ్మెల్యేలు**



**గోరంట్ల, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఇండియా–పాకిస్తాన్ సరిహద్దు ఘర్షణలో దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులకు జనసేన పార్టీ తరపున రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మురళీ నాయక్ అంత్యక్రియల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఈ సాయాన్ని జనసేన నేతలు కుటుంబానికి అందించారు. శనివారం గోరంట్ల మండలం కల్లి తండాలో మురళీ నాయక్ స్వగృహానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మల జయకృష్ణ, అహుడ చైర్మన్ టీసీ వరుణ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన ముఖ్యనాయకులు సందర్శించారు. మురళీ నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చెక్కును మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లకు ఎమ్మెల్యేలే స్వయంగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకుని, "మీతో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంది. పవన్ కళ్యాణ్‌ని మీరు త్వరలోనే కలవడానికి అవకాశముంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, "దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ తల్లిదండ్రులకు యావత్ దేశ ప్రజలు రుణపడి ఉన్నారు. ఇలాంటి తల్లిదండ్రుల ధైర్యం సమాజానికి స్ఫూర్తిదాయకం. ఎన్ని జన్మలెత్తినా వారి రుణం తీర్చలేం" అని పేర్కొన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ ఘటన మానవత్వానికి, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. మురళీ నాయక్ సేవలకు, తల్లిదండ్రుల త్యాగానికి జనసేన గౌరవం తెలిపిన విధానం సమాజాన్ని చైతన్యపరుస్తోంది.

## సీఎంఆర్ఎఫ్ సాయం... వ్యాధిగ్రస్తులకు వరం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, జూన్ 14 (జనస్వరం) :** పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ఓ వరంగా మారిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే డా.ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం చిలకలూరిపేటలోని తన నివాసంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 32 మంది పేదలకు రూ.27.76 లక్షల విలువైన చెక్కులు, మరొకరికి అత్యవసర వైద్యసాయం నిమిత్తం రూ.1.75 లక్షల విలువైన ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను అందించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన ఆయన, వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ స్థితిగతులపై ప్రత్యేకంగా తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "పేదల బాధలు అర్థం చేసుకునే నేత చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రాగానే సీఎంఆర్ఎఫ్ పంపిణీని పునరుద్ధరించారు. ఇదే ఆయనకు ఉన్న ప్రజానురక్తికి నిదర్శనం" అని పేర్కొన్నారు.

**వైసీపీ పాలనపై గట్టి విమర్శలు :**
గత ప్రభుత్వం కాలంలో అనారోగ్య సమస్యలతో బతుకు తెరువుకి పట్టాలు తగిలిన వేలాది పేదలకు సహాయనిధి నిలిపివేయడం శోచనీయమని అన్నారు. "జగన్ ప్రభుత్వం ఒకచేత్తో రూపాయి ఇస్తూ మరోచేత్తో పది రూపాయలు లాక్కున్నది. చెత్త పన్ను, ఇంటిపన్ను, కొళాయి పన్నుతో పాటు నిత్యావసరాల ధరల పెంపు, కల్తీ మద్యం వ్యాపారంతో పేదల జీవనస్థాయిని మింగేసింది" అని తీవ్ర విమర్శలు గుప్పించారు.

**పునరుద్ధరించిన పథకానికి ప్రజల నుండే ప్రశంసలు :**
ప్రత్యేకించి కార్పొరేట్ వైద్య సేవలు అందేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం వల్ల పేదల ఆరోగ్యానికి ఆశాజ్యోతి వెలిగిందని చెప్పారు. ఇప్పటికే పునరుద్ధరించిన పథకం కింద వేలాది మందికి సాయం అందడం ప్రారంభమైందని పేర్కొన్నారు.

**చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నిబద్ధత ప్రశంసనీయం :**
ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తన హామీలను నిజం చేస్తూ, ఒకే ఏడాది కాలంలో 70 శాతం హామీలు అమలు చేసి చూపిందని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యంగా "తల్లికి వందనం", "అన్నదాత సుఖీభవ" పథకాలు ఈ నెలలోనే అమలవుతున్నాయని, ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సంకల్పానికి చిట్టచివరి సాక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మద్దుమల రవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలపై నమ్మకంలేని జగన్

**- నేరస్తులకు రక్షణ కల్పిస్తున్న వైసీపీ**
**- అల్లర్లు సృష్టించిన వారు, ఈవీఎంలు ధ్వంసం చేసేవారిని, కోర్టు ఫైళ్లు తగులబెట్టే వారిని, హత్యలు చేసి డోర్ డెలివరి చేసేవారిని జగన్ కు హీరోలు**
**- ఇప్పుడు చరిత్ర మళ్లీ తిరుగుతోంది**
**- లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు ధ్వజం**



**మంగళగిరి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థలపై, రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై నమ్మకంతో కాకుండా – నిందితుల, నేరస్థుల పాలనకు వేదికగా మారిందని లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు తీవ్రంగా విమర్శించారు. "ఈవీఎంలు పగులగొట్టేవారు, కోర్టు ఫైళ్లు తగలబెట్టేవారు, హత్యలు చేసి డోర్ డెలివరీ చేసినవారిని జగన్ హీరోలుగా మార్చారు. ఇప్పుడు కొమ్మినేని శ్రీనివాసరావును కూడా అటువంటి 'వీరుడు'గా మలచాలని చూస్తున్నారు," అంటూ మండిపడ్డారు.

**"జగన్ – ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి" :**
వైసీపీ నేతల నేరచరితలను ప్రజలు గమనించి, జగన్ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని పిల్లి మాణిక్యరావు వ్యాఖ్యానించారు. "కాకాణి గోవర్ధన్, నందిగం సురేష్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి నేర చరిత్ర గల నేతలు కోర్టుల తీర్పుతో జైలుపాలయ్యారు. ఇదే బాటలో జగన్ కూడా త్వరలో జైలుకు వెళ్లనున్నారు," అన్నారు.

**"మహిళలపై జగన్ నిస్సహాయత చూపిస్తున్నారు" :**
వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని, కృష్ణంరాజులపై వైసీపీ ఎంతటి వెనుకంజ వేసిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని చెప్పారు. "వీళ్ల వ్యాఖ్యలతో రాష్ట్ర మహిళల పరువు పాక్షికం కాదు – పూర్తిగా తూర్పారబడింది. అయినా, జగన్ క్షమాపణ చెప్పలేదు. కానీ బెయిల్ రాగానే వీరులను జైలు గోడలు దాటిన వీరులా చూపిస్తున్నారు," అని ఎద్దేవా చేశారు.

**"నేరస్తులను గౌరవిస్తూ ప్రజలను అవమానిస్తున్న జగన్" :**
"డ్రైవర్ సుబ్రమణ్యని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును జగన్ రాజీనామా చేయించలేకపోయారు. ఆయనకు ఎర్రకార్పెట్ పరచారు. ఇదే ప్రజాస్వామ్యమా?" అని మాణిక్యరావు ప్రశ్నించారు. "జగన్ భజనగాళ్లంతా ఒకొక్కరుగా జైలుకు వెళ్లక తప్పదు. కొమ్మినేని ఎందుకు జైలుకెళ్లాడో ప్రజలందరికీ తెలుసు. డబ్బు ఖర్చు పెట్టి, లాయర్లతో బెయిల్ తెచ్చుకోవచ్చు – కానీ అది నిర్దోషిత్వం కాదు," అన్నారు.

**"వైసీపీ తీరు ప్రజల పట్ల అవమానం" :**
వైసీపీ నాయకులు ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకోలేక, నిరసన తెలియజేసే వారిపై రాళ్లు, చెప్పులతో దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "జగన్ పార్టీకి ప్రజల గుణపాఠం సరిపోలేదు. మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు," అని హితవు పలికారు.

**"కూటమి ప్రభుత్వం ప్రజలకి ఆశాజ్యోతి" :**
ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగులకు, తల్లులకు – ప్రతి వర్గానికీ సమాన న్యాయం అందిస్తున్నదన్నారు. "వైసీపీ తప్పుడు ఆరోపణలు, అబద్ధపు ప్రచారాలు, 'సాక్షి' అనే ఆయుధాన్ని ఉపయోగించడం ఇక ఫలించదు. అదే ఆయుధం జగన్‌కు ఉరితాడుగా మారబోతోంది," అని పిలిపులా హెచ్చరించారు.

**తీర్పు ప్రజలదే – న్యాయం సత్యం పక్షాన ఉంటుంది :**
"వాస్తవాలను ప్రజల ముందు పెట్టడం మా బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని విలువలతో నడిపించాలనేది మా సంకల్పం. జగన్ మాదిరిగా నేరచరిత్ర గలవారిని ముందుకు తీసుకొస్తే ప్రజలు ఎలా స్పందించారో ఎన్నికల్లో చూసాం. ఇప్పుడు చట్టం తన పని చేస్తోంది. అంతా ప్రజల పక్షమే," అంటూ పిల్లి మాణిక్యరావు అన్నారు.

## తల్లికి వందనం.. విద్యార్థులకు వరం

**- ఇచ్చిన మాట నిలబెట్టిన కూటమి ప్రభుత్వం**
**- ఎక్కడ విద్యార్థి ఉంటే అక్కడ అండగా నిధులు**
**- వైసీపీ హయాంలో మోసం.. కూటమి పాలనలో న్యాయం**
**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**కోవూరు, జూన్ 14 (జనస్వ రం) :** విద్యకు విలువ తెలిసిన ప్రభుత్వం ఎంత గొప్ప మార్పును తీసుకురాగలదో కూటమి ప్రభుత్వం "తల్లికి వందనం" పథకం ద్వారా చూపించిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. నెల్లూరులోని తన నివాసంలో తల్లికి వందనం పొందిన లబ్ధిదారులతో శనివారం మాట్లాడిన ఆమె, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో పాఠశాలలు ప్రారం భమైన రోజునే నిధులు జమ చేయడం ప్రభుత్వ సంకల్ప బలానికి, చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి, ఒక్క విద్యార్థికే రూ.13 వేలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించిన ఆమె, కూటమి ప్రభుత్వం మాత్రం విద్యార్థుల సంఖ్యను బట్టి తల్లికి వందనం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఒక్క విద్యార్థి ఉంటే రూ.15 వేలు, ఇద్దరు ఉంటే రూ.30 వేలు, ముగ్గురు ఉంటే రూ.45 వేలు, ఐదుగురు ఉంటే రూ.75 వేలు ఇలా ఏ ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అంతమందికీ న్యాయం జరిగేలా పథకాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టిన ఆమె, "రూ.2 వేలు నారా లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. మరి గత ప్రభుత్వంలో రూ.13 వేలు మాత్రమే ఇచ్చారు. దాంట్లో రూ.2 వేలు మేమే లాక్కున్నామా? లేక వాళ్లే తీసుకు పోయారా?" అని నిలదీశారు. వైసీపీ పాలనలో ఈ పథకానికి కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే, కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు వెచ్చిస్తూ పారదర్శకంగా నడుపుతోందన్నారు. 2019 –24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వం 42.61 లక్షల మందికే పథకాన్ని అమలు చేయగా, కూటమి ప్రభుత్వం మాత్రం 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చిందని వివరించారు. పాఠశాల అభివృద్ధికి అదనంగా రూ.13 వేల కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం, డైరెక్టుగా తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడం అనేది నూతనమైన ప్రగతిశీల ఆచరణగా అభివర్ణించారు. గతంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక తల్లిదండ్రులు ఎదురుచూస్తే, ఇప్పుడు మాత్రం పాఠశాలలు ప్రారంభమైనరోజునే డబ్బు వారి ఖాతాల్లో పడిందంటే ఈ ప్రభుత్వం విద్యపై ఎంత అంకితభావంతో ఉంది అనేది స్పష్టమవుతోందన్నారు. ఇదే సమయంలో కోడిగుడ్లు, కందిపప్పు, మధ్యాహ్న భోజనాల పేరుతో కమిషన్లు తీసుకున్న వాస్తవాలను గుర్తుచేస్తూ, వైసీపీ హయాన్ని విస్మరించలేమన్నారు. తల్లికి వందనం కింద తల్లులకు రూ.13 వేలు, స్కూల్ అభివృద్ధికి రూ.2 వేలు పంపిణీ చేసిన ఈ పథకం భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటవేస్తోందని ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నక్యాంటీన్లు వంటి అనేక పథకాల అమలుకు ప్రభుత్వం సిద్ధమైందని, ఇది కేవలం ఒక సంకేతం మాత్రమేనని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనేకమంది తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ పిల్లల చదువుకోసం నేరుగా ఖాతాలోకి వచ్చిన నగదు తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని పేర్కొన్నారు. "చెప్పినట్టు చేసి చూపిన చంద్రబాబు, లోకేష్ లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అంటూ పలువురు తల్లులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలలో 85 శాతం అమలు పూర్తి

**- మంత్రి కొలుసు పార్థసారథి**
**- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, భరోసా పెన్షన్, విద్య, ఉద్యోగ అవకాశాల్లో విస్తృత ఫలితాలు**



**విజయవాడ, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ హామీలలో 85 శాతం మేర అమలు చేశామని, సంక్షేమాన్ని సమగ్రంగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి యావరేజ్‌గా రూ.1.04 లక్షల మేర సహాయం అందించామని గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శనివారం స్థానిక బందరు రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పెద్ద ఎత్తున అమలు :**
ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభమవుతుందని, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతోందని ఆయన చెప్పారు. "అమ్మఒడి పేరిట ఒకరికి మాత్రమే ఇవ్వడం గత ప్రభుత్వ విధానం అయితే, మేము ప్రతి విద్యార్థికి ఇచ్చేలా తల్లికి వందనం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నాం," అని అన్నారు.

**వైసీపీ ఆరోపణలపై కౌంటర్ :**
తల్లికి వందనం నిధుల విషయంలో మంత్రి నారా లోకేష్‌పై వైసీపీ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అవి రాజకీయ పరమైన దిగజారుడు విమర్శలు మాత్రమేనని చెప్పారు. "నిధులు లోకేష్ జేబుల్లోకి వెళ్లాయని అంటున్నారు. అది నిజమైతే నిరూపించండి, లేదంటే ప్రజల క్షమాపణ కోరండి," అని సవాల్ విసిరారు.

**సంక్షేమం + అభివృద్ధి = కూటమి పాలన :**
గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందనీ, అయినా వెనకడుగేయకుండా చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. "విజన్ 2047" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చి ఇప్పటికే 8 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం నడుస్తోందని తెలిపారు.

**ఎన్టీఆర్ భరోసా కింద రూ.34 వేల కోట్లు :**
ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పథకంలో రూ.34 వేల కోట్లను వృద్ధులకు, వికలాంగులకు అందించామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఒక కుటుంబానికి సగటున రూ.30,000 మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడది రూ.1.04 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు.

**పోలవరం నుంచి పెట్టుబడిదారుల పరారికి వైసీపీ కారణమే :**
గత ప్రభుత్వ అవ్యవస్థితి, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం వంటి ప్రాజెక్టులు స్తంభించాయని, అశోక్ లేలాండ్, అమరరాజా వంటి సంస్థలు రాష్ట్రం విడిచి వెళ్లడానికి కారణం వైసీపీ పాలనేనని ఆరోపించారు.

**విద్యలో విప్లవాత్మక మార్పులు :**
తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును వెలుగు బాట పట్టిస్తున్నామని మంత్రి తెలిపారు. "పిల్లలకు చదువు ఇప్పించి, నైపుణ్యాలు నేర్పించి, ఉద్యోగాలు కల్పించడం మా ప్రభుత్వ ధ్యేయం" అన్నారు.


**మహిళల సాధికారత లక్ష్యం :**
స్త్రీశక్తి అనే కొత్త పథకంతో మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాల కల్పన జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, వారి పిల్లలు మంత్రి కొలుసుతో కలిసి కేక్ కట్ చేయడం విశేషం.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల వెల్లువ

**- భూ కబ్జాలు, అధికార దౌర్జన్యాలపై వేదన వ్యక్తం చేసిన బాధితులు**
**- కంభంపాటి రామ్మోహన్ రావు, పిల్లి మాణిక్యరావు వెంటనే స్పందించి అధికారులతో చర్చలు**

**మంగళగిరి, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** రాష్ట్ర వ్యాప్తంగా భూ సంబంధిత వివాదాలు, స్థానిక అధికారుల నిర్లక్ష్యం, వైసీపీ నాయకుల వేధింపులకు సంబంధించి అనేకమంది బాధితులు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. మంగళగిరిలో టీడీపీ నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వందలాది మంది వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి తమ వేదనను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు, లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు పాల్గొని బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులను కాల్ చేసి తక్షణ స్పందనతో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

– పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం గ్రంథసిరి గ్రామానికి చెందిన పరుచూరి అనురాధ తమ కుటుంబానికి చెందిన వేల్పూరు గ్రామంలోని భూమిని కుంభ నాగేశ్వరరావు, నారయ్య అనే వ్యక్తులు ఆక్రమించుకొని గత మూడేళ్లుగా తమను వేధిస్తున్నారని, పోలీస్ స్టేషన్‌కి వెళ్తే స్పందించకుండా విస్మరిస్తున్నారని వాపోయారు. కంభంపాటి రామ్మోహన్ రావు, పిల్లి మాణిక్యరావు ఆమె వినతిని గమనించి సంబంధిత అధికారులతో చర్చించారు.



– చిత్తూరు జిల్లా కుప్పం మండలం పెద్దన్న కొట్టాలకు చెందిన ఆర్. హంస తమ స్థలంలో అమ్మవారి గుడిని నిర్మించుకున్నామని, కానీ స్థానిక వైసీపీ కౌన్సిలర్ దానిని తొలగించమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు.

– ప్రకాశం జిల్లా పామూరు మండలం కంభాలదీన్నెకు చెందిన ఆర్.జయమ్మ, తన భర్తకు సంక్రమించిన ఆస్తిలో ఇంటిని నిర్మించుకుంటుండగా, భర్త అన్న, అతని కుమారుడు పంచాయతీ రోడ్డును ఆక్రమించి తమను వేధిస్తున్నారని తెలిపారు. అధికారుల స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితిలో టీడీపీ కార్యాలయాన్ని ఆశ్రయించామని వివరించారు.

– ఏలూరు నగరానికి చెందిన అలమంద రామ్ కుమార్ అండర్ డ్రెయిన్ పనుల పేరుతో వీధి మధ్య తవ్విన కాలువ పూర్తిచేయకుండా వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి సరఫరా కూడా నిలిచిపోయిందని వివరించారు.

– గుంటూరు జిల్లా తుళ్లూరు మండలానికి చెందిన బిళ్లా మరియమ్మ తన భర్త కొనుగోలు చేసిన భూమి ఆయన మరణానంతరం తన పేరిట లీగల్‌గా రావడంతో ఆస్తిని తన పేరిట రికార్డుల్లో చేర్చాల్సిన అవసరం ఉందని, కానీ అడంగల్, ఈసీల్లో తన పేరు నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని మళ్లీ సర్వే చేసి ఆన్‌లైన్‌లో తన పేరిట నమోదు చేయాలని కోరారు.

– కడప జిల్లా దువ్వూరు మండలం చింతకుంట గ్రామానికి చెందిన కె.అబ్దుల్ ఖార్ వల్లి గతంలో ఆర్మీ కోటాలో ఇచ్చిన భూమిని జగన్ హయాంలో జరిగిన రీ–సర్వేలో తగ్గించి చూపారని ఆరోపించారు. అసలు భూమి మొత్తం తమ పేరిట ఆన్‌లైన్ చేయాలని, దానిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి వినతినీ జాగ్రత్తగా పరిశీలించిన నేతలు, స్థానిక తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో తక్షణమే ఫోన్ ద్వారా మాట్లాడి స్పందన కోరడం గమనార్హం. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి పాలుపడటం తెలుగుదేశం పార్టీకి ప్రజల నమ్మకాన్ని మరింత పెంచుతోంది. "ప్రజల గళానికి మనం వేదికవుతాం. బాధితులకు భరోసా కలిగించడమే మాకు ముఖ్యకర్తవ్యమని" ఈ సందర్భంగా మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు, పిల్లి మాణిక్యరావు తెలిపారు.

# చివరి మామిడి కాయకూ సబ్సిడీ ఇస్తాం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**తిరుపతి/పాకాల, జూన్ 14 (జనస్వరం) :** రైతులు అమ్మే చివరి మామిడి కాయకూ సబ్సిడీ ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు హాస్పిటల్ రోడ్ వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విచ్చేశారు. అదేవిధంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ నాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, ముఖ్య నాయకులు, అధికారులు, మామిడి రైతులు, వ్యాపారస్తులతో కలిసి సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందన్నారు. ఫ్యాక్టరీ యజమానులు మామిడి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో సహకారం అందించాలని కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 4 లక్షల కుటుంబాలు మామిడి పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతులందరికీ చంద్రబాబు నాయుడు అండగా ఉంటారన్నారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని తెలపడానికి ఇదొక నిదర్శనం అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గల మూడు ఫ్యాక్టరీల వల్ల రైతులు నష్టపోతున్నారని, ఫ్యాక్టరీలపై మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ మామిడి రైతులను బెదిరించే పరిస్థితికి ఫ్యాక్టరీ వారు బరితెగిస్తున్నా వారిపై దృష్టి సారించాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దామలచెరువు మ్యాంగో నగర్ అతి పెద్దదన్నారు. రైతులు, వ్యాపారస్తుల సమస్యలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముందు చూపుతో మామిడి రైతులు పడుతున్న సమస్యలను, ఇబ్బందులను మా దృష్టికి తీసుకువచ్చారన్నారు. నాని రైతుల సమస్యలను మా దృష్టికి తేవడంతో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి మామిడి రైతులకు కిలోకి నాలుగు రూపాయలు అదనంగా డబ్బులు చెల్లిస్తున్నారన్నారు. గత వైసీపీ పాలకుల పాలన వల్ల రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నప్పటికీ రైతులను మరువలేదన్నారు. గత వైసీపీ పాలనలో ఏ నాయకుడైన మామిడి రైతులను వారి సమస్యలను పట్టించుకున్నారా అన్నారు. చిత్తూరు జిల్లాలో 44 పరిశ్రమలు ఉన్నాయని, ఇప్పటివరకు 22 మెట్రిక్ టన్నులు ఈ ఫ్యాక్టరీలు కొనుగోలు చేశాయన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు కానీ మండీలు కానీ రైతులను ఇబ్బంది పెడితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్టరీలు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందన్నారు. కొన్ని ఫ్యాక్టరీలపై నిఘా ఉంచామన్నారు. రైతులను ఇబ్బంది పెడుతున్న విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. వాటిపై త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులతో కూడా మాట్లాడి మామిడి రైతులకు మంచి ధర వచ్చే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి పెంచుకోవాలన్నారు. మంచి ఆహారంతో పాటుగా మంచి ధర కూడా ఉంటుందన్నారు. రైతులు నష్టపోకుండా ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. పొగాకు రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. మామిడి రైతులు క్వాలిటీ మెయింటింగ్ చేసి నాణ్యత పెంచి మార్కెట్లో ఉంచితే మంచి ధర వస్తుందన్నారు. రైతులు ఆ దిశగా ఆలోచించాలన్నారు. చివరి మామిడికాయ ఉన్నంతవరకు ప్రభుత్వం తరపున గిట్టుబాటు ధర కలిపిస్తాం అని మంత్రి అన్నారు.

## తల్లికి వందనం పేరుతో రూ.2వేలు కోత సరికాదు

**- నిరుద్యోగ భృతి అమలు చేయాలి**

**- వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి**



**పాలకొల్లు, జూన్ 14 (జనస్వరం) :** తల్లివందనం పేరుతో రూ.2వేలు కోత విధించడం అన్యాయమని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీ హరి గోపాల రావు అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తానని ఎన్నికలకు ముందు బహిరంగంగా ప్రజలకు వాగ్దానం చేసిందని, కానీ ఇప్పుడు మాట తప్పి రూ.13వేలు మాత్రమే తల్లులకు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. మిగిలిన 2వేలు ఎవరి జేబులోకి వెళ్లాయో నారా లోకేష్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రకటించిన నిరుద్యోగ భృతి ఎక్కడని ప్రశ్నించారు. ఎప్పటి నుండి అమలు అవుతుందో చెప్పాలన్నారు. తల్లికి వందనంలో కోత విధించిన రూ.2 వేలను, వెంటనే తల్లుల ఖాతాలో జమ చేయాలని కోరారు. నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటూ, ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతామని తెలిపారు. కర్రా జయసరిత, జోగాడ ఉమామహేశ్వరరావు, ముఖ్య వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## తల్లికి వందనం హర్షణీయం

### మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి



**పులివెందుల, జూన్ 14 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడం హర్షణీయమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టి ఏడాదిలోపు తల్లికి పథకం అమలు చేయడం వల్ల విద్యా ర్థుల తల్లిదండ్రులకు పోరాట కలుగుతుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పొందే కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం వర్తించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం మరోసారి పునరాలోచించుకోవాలని కోరారు.

## మానవత్వానికి చిరునామాగా కూటమి ప్రభుత్వం

**- ముగ్గురికి రూ. 18.50 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి**

**- స్వయంగా అందజేసిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు, జూన్ 14 (జనస్వరం) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మానవత్వంతో పని చేస్తుందని, పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యసహాయంగా పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్నామని మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. శనివారం స్థానిక మంత్రి కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని ముగ్గురికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.18.50 లక్షలు ఎల్ఓసీలను, కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో వారం వారం ముఖ్యమంత్రి సహాయనిధిగా లక్షల్లో వైద్య సాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి రామానాయుడుకు వైద్య సహాయం పొందిన ముగ్గురూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు (జి.వి), యల్లపు శ్రీనివాస్, తమ్మినీడి సత్యనారాయణ, పొట్నూరి శ్రీనివాస్, మల్లంపల్లి ఫకీర్ బాబు, బిరుదుకోట సోమశేఖర్, గాదె చినవెంకన్న, కూటమి నాయకులు తులా రామలింగేశ్వరరావు, సిడగం సురేంద్ర, కొమ్ముల దినేష్ పినిశెట్టి శ్రీనివాస్, బీజేపీ నాయకులు జక్కంపూడి కుమార్, కొల్లికొండ ప్రసాద్ పాల్గొన్నారు.

## “హోం స్టే”లతో యాత్రికులకు సత్వర సేవలు

### “తుడ” చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి, జూన్ 14 (జనస్వరం) :** రోజురోజుకు తిరుపతికి యాత్రికుల తాకిడి విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో “హోం స్టే”లతో యాత్రికులకు సత్వర సేవలు అందించి, దేవుడితో అతిధి సమానమని మన పూర్వీకులు చెప్పిన నానుడిని తిరుపతి ప్రజలు నిజం చేయాలని “తుడ” చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుపతి మంగళం రోడ్డులో డాక్టర్ సయ్యద్ సుమయ్య ఏర్పాటుచేసిన “హిల్ సైడ్ హెవన్ హోం స్టే”ని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డాలర్స్ దివాకర్ రెడ్డికి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ నలుమూలల నుంచి కాకుండా విదేశాల నుంచి యాత్రికులు, భక్తులు తిరుపతికి విచ్చేస్తున్నారని తెలియజేశారు. వారందరికీ మంచి ఆతిథ్యం ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు. సుచి శుభ్రతతో కూడిన ఆహారం, గౌరవ మర్యాదలతో కూడిన ఆతిథ్యం ఇచ్చినప్పుడే తిరుపతి నగరానికి మరింత ఖ్యాతి చేకూరుతుందన్నారు.

## గండికోటలో పెమ్మసాని వంశస్థుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

### మంత్రి పెమ్మసానికి టీడీపీ నేత పార్థసారథిరెడ్డి వినతి



**పులివెందుల, జూన్ 14 (జనస్వరం) :** కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని చారిత్రక ప్రాంతం గండికోటలో పెమ్మసాని రాజ వంశస్థుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి కోరారు. ఆ మేరకు ఆయన విజయవాడలో కేంద్ర గ్రామీణ, టెలికాం కమ్యూనికేషన్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమను పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల రాజ్యంలో సామంత రాజులైన పెమ్మసాని వంశస్థులు గండికోట రాజ్యం పాలకులుగా పాలించారన్నారు. పెమ్మసాని ప్రభువులు 1368 నుండి 1652 వరకు 316 సంవత్సరాల పాటు రాయలసీమను పరిపాలించారన్నారు. పరిపాలించిన వారిలో పెమ్మసాని రాజ వంశస్థులు పెమ్మసాని తిమ్మా నాయుడు, పెమ్మసాని రామలింగ నాయుడు, పెమ్మసాని ఎర్ర తిమ్మనాయుడు, పెమ్మసాని పెద్ద తిమ్మరాజు, పెమ్మసాని గోవిందమ్మలు చరితాత్రులు అన్నారు. గండికోటలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహంతో పాటు పెమ్మసాని రాజ వంశీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ మేరకు తాను సమర్పించిన వినతి పత్రానికి మంత్రి చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించినట్లు పార్థసారధి రెడ్డి వెల్లడించారు.

## రక్తదానంతో ఆరోగ్యవంతమైన జీవితం




**పులివెందుల, జూన్ 14 (జనస్వరం) :** యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం అవుతుందని రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండి 45 కేజీల బరువు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, యువత సామాజిక సేవా బాధ్యతతో రక్తదానం చేయడం అలవరచుకోవాలని, స్వచ్ఛందంగా ఏడాదికి 3 సార్లు అయినా రక్తదానం చేసే వారికే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్‌లు లత, అపర్ణ, రక్తనిధి కౌన్సిలర్ రజిని, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకన్న రథోత్సవం

### నేడు ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్సవం ముగింపు



**తిరుపతి, జూన్ 14 (జనస్వరం) :** తిరుపతికి 20కి.మీల దూరంలోని అప్పలాయగుంటలో కొలువైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 - 8.55 గం.ల మధ్య రథారోహణం, 8.55- 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 09 - 10.30 గం.లకు భక్తజనసమూహం మధ్య రథోత్సవం చేపట్టారు. సా.5.30 - 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 07 - 08గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించారు.

**నేడు చక్రస్నానం, ధ్వజావరోహణం :**

ఆదివారం ఉదయం 08- 9 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరగనుంది. తదుపరి 9.15 - 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4- 5 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07 - 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టీటీడీ డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## జగన్ పాలన మొత్తం ఆర్థిక విధ్వంసమే

### తిరుపతి పర్యటనలో పురపాలక మంత్రి నారాయణ



**తిరుపతి, జూన్ 14 (జనస్వరం) :** మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ క్లీన్ చేయాల్సి ఉందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకల విధ్వంసంతో 10 లక్షల కోట్ల రూపాయల అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారన్నారు. శనివారం ఆయన తిరుపతి సమీపంలోని రామాపురం ప్రాంతంలో పర్యటించారు. అక్కడి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్‌పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్‌లో వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్‌లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ చెప్పారు. మంత్రితో పాటు గ్రీన్ అండ్ బ్యూటిఫికెషన్ చైర్మన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మున్సిపల్ అధికారులు తదితరులు కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని, గతంలో 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర ద్వారా అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 40 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తిరుపతి జిల్లాలో జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారని చెప్పారు.

## దామినేడులో ఆలయం నేలమట్టం



**తిరుపతి, జూన్ 14 (జనస్వరం) :** తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరు పోలీస్ పరిధిలోని దామినేడులో నాగాలమ్మ ఆలయాన్ని తిరుపతి గ్రామీణ మండలంకు చెందిన టీడీపీ మాజీ అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు పూర్తిగా కూల్చి వేశారని స్థానిక ప్రజలు తీవ్రంగా ఆగ్రహించారు. రాత్రికి రాత్రి తాము పవిత్రంగా పూజించే నాగాలమ్మ ఆలయము పూర్తిగా కూల్చివేయడంతో తిరుచానూరు పోలీసులకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకుని ఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు నేలమట్టమై ఉన్న చిన్న ఆలయాన్ని ఫోటోలు తీసి ఆ భూమి సంబంధిత విచారణ చేపట్టారు. ఆలయం వున్న ప్రాంతపు భూ యజమాని తన అనుచరులతో కలిసి ఆలయం వద్ద గల పోలీసులకు భూమి సంబంధిత వివరాలు వివరిస్తుండగా భూమి యజమానికి, గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం ఒక్కసారిగా గ్రామస్తులు భూ యజమాని కృష్ణమూర్తి నాయుడుపై దాడికి పాల్పడ్డారు. తర్వాత గ్రామస్తుల దాడి నుండి పోలీసులు భూ యజమానిని రక్షించి ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## జనసైనికుడి సోదరి వివాహానికి ఆర్థిక సాయం



**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం, సీతారామపురం మండలంలోని మారంరెడ్డి పల్లి పంచాయతీకి చెందిన జనసేన పార్టీ వీరాభిమాని వడ్డేపల్లి శ్రీనివాసులు సోదరి వడ్డేపల్లి స్వప్న వివాహానికి నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకుడు భోగినేని కాశీ ఆర్థిక సాయం చేశారు. జనసేన వీర మహిళ భోగినేని సులోచనమ్మ, జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ)లు శనివారం జనసైనికుని ఇంటి వద్దకు వెళ్లి వధువు స్వప్న చేతికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా జనసైనికుడు శ్రీనివాసులు మాట్లాడుతూ "నన్ను గుర్తించి నా సోదరి వివాహానికి నగదు అందజేసిన జనసేన నాయకులు భోగినేని కాశీరావుకు మా కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కాశీ రత్తయ్య మాట్లాడుతూ సీతారామపురం మండలంలోని జనసైనికులు, వీర మహిళలకు ఏ ఆపద వచ్చిన, ఏ అవసరం వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జనసేన నాయకులు భోగినేని కాశీ రావు ఆదేశాలు మేరకు వధువుకు నగదు అందజేశామని మునుముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరుణాకర్ రెడ్డి, కొత్త జగదీష్, వడ్డే పల్లి శ్రీనివాసులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- 16 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గంలో 16మందికి మంజూరైన రూ.14లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ శనివారం అందజేశారు. సందర్భంగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాగా ఉపయోగపడుతుందన్నారు. పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రూరల్ నియోజకవర్గంలో రూ.కోటి 35 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు అంజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్ట్‌ల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని కలిసి విన్నవించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు
- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్



**ఏలూరు, జూన్ 14 (జనస్వరం) :** జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వైవి హరీష్, టీ.వెంకట్రావు. ఎస్.రుషిరావు, సీహెచ్.శ్రీనివాస్, పీ.మిల్టన్ ప్రతాప్, దొరబాబు, చదలవాడ ప్రతాప్ కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో జర్నలిస్ట్ నాయకులు అభ్యర్థన పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం డీఈవో వెంకట లక్ష్మమ్మని కూడా కలవమని కలెక్టర్ ఆదేశించడంతో డీఈఓను కలిసి వర్కింగ్ జర్నలిస్ట్‌ల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. జర్నలిస్ట్‌లు ఏబీఎన్ వాసు, సతీష్, సన్నీలు పాల్గొన్నారు.

## కోళ్ల వ్యర్థాల వాహనం పట్టివేత



**దెందులూరు, జూన్ 14 (జనస్వరం) :** పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్న నిషేధిత కోడి వ్యర్థాలను ఉపయోగించిన వారిపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. 16వ నెంబర్ జాతీయ రహదారి పైదెందులూరు మీదుగా చేపల చెరువులకు చికెన్ వ్యర్థాలు రవాణా వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. శనివారం ఉదయం తనిఖీల్లో భాగంగా చికెన్ వ్యర్థాలతో వెళుతున్న వ్యాన్‌ను పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పీఎస్ క్రైమ్ నెంబర్ 130 హైదరాబాద్ టు గుండుగోలను వైపు వెళ్తున్న ఏపీ 39 యూసీ 1329 గల వ్యాను చికెన్ కోడి వ్యర్థాలు వేసుకుని నకిలీ బిల్లులతో వెళుతుండగా ఎస్ఐ శివాజీ తనిఖీలు నిర్వహించగా పొంతన లేని సమాధానం చెప్పి నకిలీ కాగితాలు చూపించడంతో కోడి వ్యర్థాల సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

## పాయకరావుపేటలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన




**పాయకరావుపేట, జూన్ 14 (జనస్వరం) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం ఎస్ఈపీఓ పి.శ్రీనివాసరావు సూచనల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ తన సిబ్బందితో కలిసి తిరుమల కాలేజీలో నషా ముక్త్ భారత్ అభియాన్ పేరుతో డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన మానవతా విలువలు తగ్గిపోవడంతో పాటు కుటుంబాలు విచ్ఛిన్నమై ఆర్థిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లికి వందనంతో.. ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం

- జగన్‌కు తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది..?
- మంత్రి రామానాయుడు
- పాలకొల్లులో కోట్లాది రూపాయలతో జోరుగా అభివృద్ధి పనులు



**పాలకొల్లు, జూన్ 14 (జనస్వరం) :** రెండు రోజులుగా రాష్ట్రంలో ఏ ఇంట్లో చూసినా తల్లికి వందనం పండగ వాతావరణం కనిపిస్తుందని, పిల్లల తల్లుల కళ్ళలో ఆనందం స్పష్టంగా అర్థమవుతుందని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. శనివారం పట్టణంలో శర వేగంతో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు పరిశీలించారు. పనులపై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లికి వందనం కింద 67 లక్షల మంది చదువుకునే పిల్లలకు రూ.10,651 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజున కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు, వారి తల్లులు ఖాతాలో జమ చేసామన్నారు. ఒకరు ఉంటే 13 వేలు, ఇద్దరు ఉంటే 26 వేలు, ముగ్గురు ఉంటే 39 వేలు, నలుగురికి 52 వేలు, ఐదుగురికి 65 వేలు అందినట్లు చెప్పారు. సాక్షాత్తు జగన్ సొంత పులివెందుల నియోజకవర్గం బక్కన్న వారి గ్రామంలో ఒకే కుటుంబంలో ఐదుగురు పిల్లలకు 65 వేలు అందాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన మాటను చంద్రబాబు, లోకేష్‌లు నిలబెట్టుకొని చరిత్ర సృష్టించారని మంత్రి పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికే మాత్రమే రూ.13 వేలు అమలు చేశారు. 2019 ఎన్నికల ప్రచారంలో స్వయంగా జగన్, భారతి రెడ్డిలు, కుటుంబంలో ఇద్దరు పిల్లలకు రూ.30 వేలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పలేదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో 90 శాతం హామీలు నెరవేర్చలేని జగన్, ఆ పార్టీ నాయకులకు తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అన్నదాత సుఖీభవ కింద 20వేలు రైతులకు ఈ నెలలోనే అమలు చేస్తామన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంస పాలు చేయడంతో పాటు ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేశాడని, నేడు చంద్రబాబు పరిపాలనా దక్షతతో పవన్ కళ్యాణ్ తోడుగా, మోదీ అండతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూనే అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాదేనన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టును జగన్ భర్తీ చేయలేదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి, ఆదర్శంలోను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంతో శ్రమిస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు. ముందుగా టిడ్కో గృహాలు, నర్సాపురం కాలువపై వంతెన, రేవులు, అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ భవనం, క్రిస్టియన్ స్మశాన వాటిక, ముస్లిం షాది ఖానా, ప్రభుత్వ ఆసుపత్రి, ఉద్యానవనాలు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, హిందూ స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఏజెన్సీలకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, టీడీపీ జిల్లా నాయకులు కర్నేన గౌరు నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షులు జివి, వల్లభు శ్రీనివాస్, తమ్మినీడి సత్యనారాయణ, గాదె చిన వెంకన్న, చినిమిల్లి గణపతిరావు, బిరుదుకోట సోమశేఖర్, అల్లం తాతాజీ మల్లంపల్లి పకీర్ బాబు జనసేన నాయకులు తులా రామలింగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు సిడగం సురేంద్ర, కొమ్ముల దినేష్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు కొల్లి కొండ ప్రసాద్, జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో ఐదు గొర్రెలు, దుక్కిటెద్దు మృతి



**చింతపల్లి, జూన్ 14 (జనస్వరం) :** ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం జున్నుల గ్రామాన్ని తాకింది. శనివారం మధ్యాహ్నం పిడుగుపాటు సంభవించి ఐదు గొర్రెలు, ఒక దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన గ్రామంలో కలకలం రేపింది. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని జున్నుల గ్రామ శివారులో గిరిజన రైతు సాగిన రాజారావు తన గొర్రెలు, పశువులను మేత కోసం తీసుకెళ్లాడు. వర్షం ప్రారంభమైన కొద్దిసేపటికే పిడుగు పడటంతో ఒక దుక్కిటెద్దు, ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. ఈ ఘటనపై బాధితుడు రాజారావు మాట్లాడుతూ పిడుగుపాటు వల్ల సుమారు లక్ష రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని వేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు చేరుకొని మృత్యువాత పడిన గొర్రెలు దుక్కిటేద్దును పరిశీలించారు. ఈ ఘటనపై పశుసంవర్ధక శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.


## ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకులు దోనేపూడి రాంబాబుకు పలువురు పరామర్శ



**దెందులూరు, జూన్ 14 (జనస్వరం) :** టీడీపీ సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పోతునూరు గ్రామ ప్రముఖులు దోనేపూడి రాంబాబును పలువురు రాజకీయ, వ్యాపార, విద్యాసంస్థల పలు రంగాలకు చెందిన ప్రముఖులు పరామర్శించారు. టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ పూర్వపు పోతు నూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు దోనేపూడి శివరామకృష్ణయ్య వారి సతీమణి దోనేపూడి రామశేషులు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో వీరి కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త టీడీపీ సీని యర్ నేత దోనేపూడి రాంబాబును పలువురు విద్యా వైద్య రాజకీయ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు రాంబాబును పరామర్శించి సానుభూతి తెలిపారు. స్వర్గీయ టీడీపీ సీనియర్ నాయకులు దోనేపూడి శివరామకృష్ణయ్య స్వర్గీయ రామశేషులు చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు టీడీపీకి చేసిన సేవలను కొనియాడారు. సోమవారం పోతునూరు గ్రామంలో స్వర్గీయ దోనేపూడి రామశేషులు సంతాప సభ (పెద్ద కార్యం) నిర్వహించనున్నట్లు వారి కుమారులు ప్రముఖ పారిశ్రామికవేత్త దోనేపూడి రాంబాబు తెలిపారు.

## రామలింగాపురం అండర్ బ్రిడ్జి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి

**బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ డిమాండ్**



**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** నగరంలోని రామలింగాపురం అండర్ బ్రిడ్జి పరిసర రహదారి బాగా దెబ్బతిన్న కారణంగా వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వాహనాలు స్కిడ్ అవుతూ ప్రమాదాలకు గురవుతున్నాయని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో రోడ్డుపై అనేక గుంతలు ఏర్పడాయి. వర్షాకాలం కారణంగా నీరు నిల్వ ఉండటం వల్ల రోడ్డు మరింత జారుడు బల్లగా మారిపోయింది. దీనివల్ల ఇప్పటికే కొన్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రజల ప్రాణాలతో ఆటలాడే పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతం ద్వారా ప్రతి రోజు కొన్ని వేల వాహనాలు, స్కూల్ పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు ప్రయాణిస్తున్నారు. ఇలాంటి సమయంలో సంబంధిత ఆర్ అండ్ బి శాఖ/మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణం స్పందించి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని చిలక ప్రవీణ్ డిమాండ్ చేశారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడమే కాకుండా, దీర్ఘకా లిక పరిష్కారం కోసం రోడ్డు పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉంది. డ్రెయినేజ్ సదుపాయం లేకపోవడం వల్లే ఈ సమస్య మరింత ముదిరిందని. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు వెంటనే సైట్‌ను పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు ఈ అంశంపై అప్రమత్తంగా ఉండి, తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని చిలకా ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## మెప్మా కార్యాలయంలో మహిళలకు యోగా శిక్షణ

**ఆరోగ్యవంతమైన సమాజ దిశగా చొరవ**



**యలమంచిలి, జూన్ 14 (జనస్వరం) :** మున్సిపాలిటీ పరిధిలోని ధర్మవరంలోని మెప్మా కార్యాలయంలో "యోగ ఆంధ్రా" కార్యక్రమం కింద మహిళలకు ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమానికి మహిళలు ఉత్సాహంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకుడు గంగాధర్ మాట్లాడుతూ "ప్రతి రోజు యోగాసనాలు చేస్తే శరీరంలోని రుగ్మతలు పోయి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది. ఒక గంట యోగా సాధన చేయడం ద్వారా రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, టెన్షన్లను అధిగమించి, శరీరంతో పాటు మనస్సు కూడా ప్రశాంతంగా ఉండేలా అవుతుంది" అని వివరించారు. యోగ సాధన వల్ల ప్రతి ఒక్కరి పనితీరు మెరుగవుతుందని, ఆత్మవిశ్వాసంతో వారు చేసే పనిని శత శాతం పూర్తి చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం పద్మావతి మాట్లాడుతూ, "డ్వాక్రా గ్రూపుల్లో భాగమైన మహిళలు యోగా శిక్షణను స్వీకరించి, తమ కుటుంబ సభ్యులకు కూడా అందించగలిగితే.. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆ మహిళలే మార్గదారులవుతారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఉమాదేవి, సీఎల్ఆర్‌బీ కృష్ణవేణి, వెలుగు సీసీలు, ఇతర కార్యకర్తలు పాల్గొని మహిళలతో కలిసి యోగా ప్రాక్టీస్ చేశారు. శిక్షణలో పాల్గొన్న మహిళలు తమకు ఇది కొత్త అనుభవమని, ఇక నుండి ప్రతిరోజూ యోగా చేయాలని సంకల్పించుకున్నట్టు తెలిపారు. ఈ తరహా శిక్షణలు మరిన్ని ప్రాంతాల్లో జరిగితే గ్రామీణ స్థాయిలోనూ ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## మంత్రి సంధ్యారాణి దృష్టికి గిరిజనుల సమస్యలు



**కొయ్యూరు, జూన్ 14 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని శనివారం సాలూరు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పాడేరు నియోజకవర్గానికి సంబంధించి పలు ప్రజాసమస్యలపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పాడేరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న వనరుల కొరత, అభివృద్ధి ప్రాజెక్టుల ఆగివేత, గిరిజనుల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్న అంశాలపై సమగ్రమైన చర్చ జరిగింది. పాడేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి ప్రభుత్వాన్ని ఎలర్ట్ చేస్తున్నామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ పునర్వ్యవస్థీకరణలో న్యాయమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. ఆదివాసీ సమస్యలు తమ ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవని, ప్రతి సమస్యను క్రమేపిగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గంలో టీడీపీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉయ్యూరు మాజీ ఎంపీటీసీ సభ్యుడు యలమంచిలి వరహాలు బాబు, యువ నాయకుడు వనువు సురేంద్ర తదితరులు కోడా సురేష్‌తో కలిసి పాల్గొన్నారు. సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## సాగునీటి కాలువ పనులు ప్రారంభం



**పాయకరావుపేట, జూన్ 14 (జనస్వరం) :** నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో శనివారం సాగునీటి కాలువ పనులను రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు, నియో జకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి కాలువ చైర్మన్ గెడ్డం చైతన్య, గెడ్డం కన్నబాబు, జనసేన నాయకులు తోట నాగేశ్, పాయకరావుపేట మండల అధ్యక్షులు యగదాసు నానాజీ, నక్కపల్లి మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, ఉపాధ్యక్షులు నల్లల రత్నజి, టౌన్ అధ్యక్షులు ఆచంట దొర, టీడీపీ మండల అధ్యక్షులు చించలపు పొద్దు, టీడీపీ టౌన్ అధ్యక్షులు యర్ల వరహాలురావు, మార్కెట్ యాడ్ చైర్మన్ దేవర్ సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ ఒబోయిన రమణ, జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, పొడకట్ల పాపారావు, కర్రి బాబురావు, పల్ల బాబురావు, కాలువ డైరెక్టర్లు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యలమంచిలిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పేదలకు భరోసానిచ్చిన చంద్రబాబు ప్రభుత్వం**

**యలమంచిలి, జూన్ 14 (జనస్వరం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పునరుద్ధరణతో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయని, వైద్య అవసరాల్లో ప్రభుత్వమే అండగా నిలుస్తోందని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన బాధితులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి అర్పించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ పునఃప్రారంభించినట్లు తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేని వారు ముఖ్యమంత్రి సహాయ నిధిని ఆశ్రయించగలుగుతున్నారని, వారం రోజుల్లోనే ప్రభుత్వం వారి చేతికి చెక్కులు అందజేస్తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం వంటి పథకాలతో విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తోందని, త్వరలోనే సూపర్ సిక్స్ హామీలను మరో మెట్టు ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామానికి చెందిన కర్రీ లక్ష్మికి రూ.45,918, అప్పారాయుడుపాలెం గ్రామానికి చంద్రగిరి నూకరాజుకు రూ. 43,700, ఏటికొప్పాకకి దేవరపు అప్పలరాజుకు రూ.1,06,128, పులపర్తి గ్రామానికి శ్రీగా కొల్లి గోపన్నకు రూ.1,63,616, హరిపురం గ్రామానికి కిర్లంపల్లి చిన్నవతారానికి రూ.20,524, యలమంచిలి పట్టణానికి చాగంటి భవానీకి రూ.60,000, గొర్ల ధర్మవరం గ్రామానికి గొర్ల సోమనాయుడుకు రూ.47,511, హరిపాలెం గ్రామానికి కాంద్రేగుల మౌనికకు రూ.20,464, గొరపూడి గ్రామానికి గొర్ల దేవులమ్మకు రూ.41,341, వాడ నరసాపురం గ్రామానికి చింతకాయల వెంకటేష్‌కు రూ.2,26,900, చీమలపల్లి గ్రామానికి జనపరెడ్డి నానాజీకి రూ.75,000 చెక్కులను అందజేశారు. మొత్తంగా ఈ సందర్భంగా రూ.8.51 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదే కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన పంచదారల చిన్నది ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించడంతో, ఆమె కుటుంబానికి టీడీపీ భీమా నుండి రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకులు గోంతిన హరిష్, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా కార్య నిర్వాహ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు, పీలా తులసీరామ్, పొనమల్ల కొండబాబు, లాలం తాతబాబు, మామిడి శివ అప్పారావు, బొద్ధపు రమణ, పండూరి శ్రీను, కరణం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ హామీలు సజావుగా అమలవుతుండటం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమాన్ని అందించడమే కాకుండా, ప్రభుత్వ నిబద్ధతను వెల్లడిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.

# నిరుపేద తల్లిదండ్రుల కలలు నెరవేర్చడమే వీఆర్ హై స్కూల్ పునః ప్రారంభ లక్ష్యం

- వీఆర్ హై స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ? మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- మరో వారంలో వీఆర్ హై స్కూల్ పునః ప్రారంభం





**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** నిరుపేద తల్లిదండ్రుల కలలు నెరవేర్చేలా వీఆర్ హైస్కూల్లో విద్య బోధన అధునాతన టెక్నాలజీతో అందించబోతున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు విఆర్ హైస్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ నందన్, నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌లతో కలిసి మంత్రి నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు. హైస్కూల్లోని ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి వసతులపై ఆరా తీశారు. వేగవంతంగా పనులు చేస్తున్న ఎన్సిసి వారిని మంత్రి అభినందిస్తూ... త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్ హై స్కూల్‌గా విఆర్ స్కూల్‌ను రూపుదిద్దబోతున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వంలో మూతపడిన చరిత్ర కలిగిన విఆర్ హై స్కూల్‌ను అధునాతన టెక్నాలజీతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం పనులు కూడా పూర్తి చేసి మరో వారంలో వీఆర్ హై స్కూల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించబోతున్నట్లు మంత్రి చెప్పారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 1000 మంది విద్యార్థులకు నాణ్యమైన అధునాతన టెక్నాలజీతో కూడిన విద్యను అందించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు విద్యార్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థు లకు నాణ్యమైన విద్య మానసిక ఉల్లాసంకోసం క్రీడలు సమకాలికంగా ఉంటాయని తెలిపారు. వీటితోపాటు ఉచితంగా రవాణా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. రానున్న ఏడాది 2000 మంది పేద విద్యార్థులకు విఆర్ హై స్కూల్లో ప్రవేశం కల్పించబోతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పేదలు నిరుపేదల తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా వ్యూహాత్మకంగా ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. వీఆర్ హై స్కూల్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భగత్ సింగ్ కాలనీలో 1400 కుటుంబాలకు పట్టాలు పంపిణీ, స్మార్ట్ సిటీ కింద 163 మందికి షాపింగ్ కాంప్లెక్స్ మంజూరు ప్రక్రియ కూడా లాంచనంగా ఉంటుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రెసిడెంట్లు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు ఉచితంగా సిల్వర్ మొక్కలు పంపిణీ

**పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ స్వచ్ఛంద సంస్థ క్లస్టర్ సమన్వయకర్తలు రాజన్న, సూరిబాబు**



**చింతపల్లి, జూన్ 14 (జనస్వరం) :** పర్యావరణ పరిరక్షణతో పాటు గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ఉద్దేశ్యంతో పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత సిల్వర్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు గిరిజన రైతులకు ఈ మొక్కలను అందజేశారు. పిఎన్‌పి ఆగ్రో ఫారెస్ట్రీ స్వచ్ఛంద సంస్థ క్లస్టర్ సమన్వయ కర్తలు శెట్టి రాజన్న, గోపినాయక సూరిబాబు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గాలను సమకూర్చే లక్ష్యంతో ఈ మొక్కల పంపిణీ చేపట్టామని తెలిపారు. సిల్వర్ మొక్కల పెంపకం రైతులకు దీర్ఘకాలికంగా ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుందని, భూసారాన్ని మెరుగుపరచడంలో కూడా సిల్వర్ మొక్కలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు అంకితమైన పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిని బలోపేతం చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ ఉచిత పంపిణీ పట్ల రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.


# కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే.. వైసీపీ నేతలకు కడుపు మంట ఎందుకో

**మంత్రి పొంగూరు నారాయణ**



**నెల్లూరు, జూన్ 14 (జనస్వరం) :** రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి చేస్తుంటే వైసీపీ నేతలకు కడుపు మండిపోతుందని మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు అర్థరహిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి వందనం డబ్బులు లోకేష్ అకౌంట్లోకి పోతున్నాయంటూ వైసీపీ దుష్ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శనివారం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, దాన్ని వైసీపీ జీర్ణించుకోలేక పోతుందని విమర్శించారు. ఒకే రోజు 67.25 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 42 లక్షల మందికి కేవలం 5000 కోట్లే ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. కుటుంబంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని.. ఒక్క పిల్లాడికి మాత్రమే ఇచ్చి కుటుంబంలో చిచ్చుపెట్టే సంస్కృతి తమది కాదన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు హామీని అమలు చేయబోతున్నామని నారాయణ స్పష్టం చేశారు. 2.25 లక్షల మందికి అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే చక్కటి భోజనం అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని చిన్నారులకు మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి.. కంసుడి అవతారం ఎత్తారని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. అప్పులు, చెత్త మిగిల్చి వెళ్లారని మండిపడ్డారు. చంద్రబాబు సమర్థవంతమైన పాలనతో పరిస్థితులు చక్కబడుతున్నాయని.. కొన్ని రోజులు ఓపిక పడితే హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు

# రామారాయుడుపాలెంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం



**యలమంచిలి, జూన్ 14 (జనస్వరం) :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు రామారాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదంతో ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ యోగా శిబిరాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని కూటమి నేతలు గొర్లె బాబురావు, బెజవాడ మణిబాబు సమన్వయంతో చేపట్టారు. సచివాలయం సిబ్బంది రమణబాబు నేతృత్వంలో గ్రామ ప్రజలకు యోగా వినియోగాన్ని, దాని ప్రయోజనాలను వివరిస్తూ ప్రాక్టికల్‌గా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యానికి కలిగే లాభాలను ఆస్వాదిస్తూ ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొన్నారు. "ప్రతి రోజు కొద్దిగా సమయాన్ని యోగాకు కేటాయిస్తే, ఎన్నో వ్యాధులను నివారించవచ్చు" అని యోగా కోచ్‌లే కాకుండా గ్రామ పెద్దలు కూడా హితవు పలికారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామస్థులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కొమ్మికలో ఘనంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం




**కొయ్యూరు, జూన్ 14 (జనస్వరం) :** మండలంలోని కొమ్మిక గ్రామంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సచివాలయం ప్రాంగణంలో జరిగిన ఈ యోగా శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సెగ్గే సూరిబాబు నేతృత్వం వహించగా, మాజీ సర్పంచ్ కమటం చెల్లారావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగా సాధన ప్రారంభానికి ముందు మాట్లాడుతూ, "రోజు నిత్యం ఎన్నో ఒత్తిడుల మధ్య జీవిస్తున్న మనమంతా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాపై ఆసక్తి పెంచుకోవాలి. యోగా చేయడం ఒక విధంగా మన జీవనశైలిలో మార్పు తీసుకురావడమే" అని సర్పంచ్ సూరిబాబు పేర్కొన్నారు. "ఏదో ముక్కుబడిగా చేస్తూ యోగా చేయకూడదు. అది మనకు నచ్చి, ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న సంకల్పంతో చేయాలి" అని కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. నాయకులు మాటలకే పరిమితమవకుండా, గ్రామస్థులతో కలిసి యోగాలో పాల్గొనడం విశేషం. శాంతియుత, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గుర్తించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని యోగా ఆసనాల్లో ఆసక్తిని కనబరిచారు. యోగాంధ్ర 2025 ఉద్దేశాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

# రేగుపాలెం గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమం



**యలమంచిలి, జూన్ 14 (జనస్వరం) :** జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో 10 లక్షల మందితో యోగా చేస్తూ గిన్నిస్ రికార్డు నెలకొల్పాడం మనకు గర్వకారణమని, ప్రపంచంలో మానవాళికి యోగాను పరిచయం చేసి సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం చూపిన మన భారతదేశం ఎంతో ఉత్కృష్టమైనదని, అల్లోపతి వైద్యం ద్వారా కూడా నయం కానీ ఎన్నో వ్యాధులను యోగతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చుననీ గ్రామ కార్యదర్శి సిహెచ్ రవికుమార్ అన్నారు. యోగాంధ్ర 2025 లో భాగంగా రేగుపాలెం గ్రామ సచివాలయం ప్రాంగణంలో సుమారు 260 మంది గ్రామస్తులతో శిక్షకులు రాజు, సత్యనారాయణల పరిరక్షణలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారి ఆర్ జగన్నాథ రావు మాట్లాడుతూ యోగా వల్ల సంపూర్ణ మానసిక ప్రశాంతత లభిస్తుందని ఒత్తిడిని దూరం చేస్తుందని ప్రతి ఒక్కరూ వారి జీవితంలో యోగ యోగాసనాలు ధ్యానం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు స్వామి నాయుడు రఘు బాబు, కొండబాబు, మహాలక్ష్మి నాయుడు, సత్యనారాయణ, ధర్మరాజులు, ఫీల్డ్ అసిస్టెంట్ కి.అచ్చయ్య నాయుడు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్‌కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా?

తూర్పు నాయుడుపాలెం, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) : అమ్మఒడికి కోతలు పెట్టి తల్లుల్ని మోసం చేసిన జగన్‌కి తల్లికి వందనంపై మాట్లాడే అర్హత ఉందా? అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జగన్‌ని నిలదీశారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంప్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి అందజేశారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో రూ.12 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సంక్షేమానికి సరికొత్త నిర్వచనం తల్లికి వందనం. గతంలో కంటే 24.5లక్షల మంది తల్లులకు అదనంగా తల్లికి వందనం. వైసీపీకి మహిళలు ఓటెయ్యలేదని జగన్ వారిపై కక్ష పెంచుకున్నారు. పాలన అంటే బటన్ కాదు.. భవిష్యత్తు నిర్మాణం అనే విధంగా కూటమి పాలన సాగుతోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.


# పరామర్శ పేరుతో మహిళలపై దాడి చేయించింది జగనే

**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** పొదిలి జగన్ పర్యటనలో వైసీపీ గూండాల దాడిలో మహిళలకు, పోలీసులకు గాయాలయ్యాయని దీనిపై జగన్ కనీసం సానుభూతి తెలపకపోగా దొంగే దొంగ అన్నట్టుగా మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరామర్శ పేరుతో వైసీపీ రౌడీలను తీసుకువచ్చి నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేయించింది జగనే. పొదిలిలో వైసీపీ గూండాల దాడిలో మహిళలకు, పోలీసులకు గాయాలయ్యాయి. దీనిపై జగన్ కనీసం సానుభూతి తెలపకపోగా దొంగే దొంగ అన్నట్టుగా మాట్లాడటం సిగ్గుచేటు. రాళ్లు, చెప్పులతో వైసీపీ గుండాలు దాడులు చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా ? తప్పు చేస్తే ఎవరికైనా చట్ట ప్రకారం శిక్ష తప్పదు. రౌడీలు, మహిళలని కించపరిచే వారిని వెనకేసుకొస్తారా ? మేం ప్రజాస్వామ్యహితంగా వ్యవహరిస్తున్నాం కాబట్టే జగన్ స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నారు. గత 5 ఏళ్ల వైసీపీ అరాచక పాలనను జగన్ గుర్తు తెచ్చుకోవాలి. తప్పు తాను చేసి ఎదుటివారిపై నెట్టే వైఖరి జగన్ మార్చుకోవాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి హితవు పలికారు.

# బీసీ సంక్షేమానికి కృషి చేస్తాం

**ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**




**ఏలూరు, జూన్ 15 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ-ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్, మహిళా బీసీ సంఘాల ప్రతినిధులు శనివారం ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, పలు వినతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలని, ఏబీసీడీ వర్గీకరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లాలని కోరారు. అలాగే ప్రభుత్వమే తల్లికి వందనం పథకం ద్వారా బీసీ కుటుంబాలకు భారీగా లబ్ధి చేకూరుస్తోందని వారు అభినందించారు. బీసీ సంఘాలకు కమ్యూనిటీ హాల్ కేటాయించాలని కోరిన ప్రతినిధులకు స్పందించిన రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ, "బీసీల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను. ఏ అవసరమైనా నేరుగా నా దగ్గరకు రాగలరు. ఏలూరులో బీసీ సంక్షేమానికి నిబద్ధంగా పనిచేస్తా" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు లక్కోజు రాజగోపాలాచారి (గోపీ), బీసీ-ఓబీసీ జిల్లా అధ్యక్షులు పామర్తి యేసురాజు, రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు విఠల్ కుమార్, బీసీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, టీచర్స్ అసోసియేషన్ ఏలూరు అధ్యక్షులు పూలు ఆంజనేయులు, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు పట్నాల శేషగిరిరావు, బీసీ మహిళా అధ్యక్షురాలు మూతిక రాఘవమ్మ, నాయకురాలు కిలారిశెట్టి సంధ్యా శ్రీలక్ష్మి, జనసేన నాయకులు కొండల ప్రసాద్, జరజాపు ఉమా, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ప్రతినిధులు బీసీల హక్కుల కోసం పోరాడతామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సామాజిక న్యాయ దృక్పథంతో మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# జగన్ శాంతి భద్రతలపై చర్చకు రావాలి

- జగన్‌కి సవాల్ విసిరిన టీడీపీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు



**విజయవాడ, జూన్ 14 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** వైసీపీ అధినేత, ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పాలనలో అరాచకం, దుర్మార్గం విలయ తాండవం చేశాయి. జగన్ నియంత పాలనలో శాంతిభద్రతలకు విఘాతం కలిగి ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారు. జగన్‌కి దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్రంలోని శాంతి భద్రతల విషయంపై చర్చకు రావాలని టీడీపీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయంటూ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. శనివారం గురునానక్ కాలనీలోని పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా సరఫరా, భూ దందాలు, మహిళలపై అత్యాచారాలు జరిగాయి. అప్పుడు శాంతి భద్రతలు క్షీణించలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. సాక్షి మీడియాలో అమరావతి రాజధాని మహిళలను మురికి వ్యాఖ్యలతో అవమానిస్తే.. మహిళలకు జగన్ రెడ్డి, భారతి రెడ్డి క్షమాపణలు చెప్పకుండా తప్పించుకునేందుకు దొంగ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. జగన్ అండ్ బ్యాచ్‌కి నాటకాలు ఆడటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఈ డ్రామాలను ప్రజలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షుడు. ఏడాదిగా రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ సప్లై నిర్మూలించి మహిళల రక్షణకు అండగా నిలబడి శాంతి భద్రతలను కాపాడుతున్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధితో పాటు శాంతి భద్రతలను రక్షించటంలో లెటెస్ట్ టెక్నాలజీను పోలీసులకు అందించి అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తున్నారన్నారు. శాంతి భద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇర్ఫాన్ పాల్గొన్నారు.